


నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com

**ప్రకాశం**
**బాపట్ల**

బుధవారం | 14 మే 2025


# జిల్లాలో కేంద్ర పథకాల పురోగతిపై సమీక్ష

## 20 సూత్రాల అమలు తీరుపై జిల్లా స్థాయి సమావేశం

## హాజరైన ఏపి ఛైర్మన్ లంకా దినకర్‌బాబు, కలెక్టర్ జె.వెంకటమురళి

**సూర్యప్రతినిధి బాపట్ల**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఏపి చైర్మన్ లంకా దినకర్‌బాబు అన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు, పురోగతి, మౌలిక సదుపాయాల కల్పనలో 20 సూత్రాల కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. ముందుగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఏపీ చైర్మన్ లంకా దినకర్‌బాబును సాదరంగా ఆహ్వానించారు. వ్యవసాయ, పశుసంవర్ధక, డ్వామా, డిఆర్‌డిఏ, ఆర్డబ్ల్యూఎస్, పిఆర్, గృహ నిర్మాణ, నైపుణ్యాభివృద్ధి సంస్థ, విద్యుత్, పబ్లిక్ హెల్త్, మెప్మా, పర్యాటక శాఖలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో అధికారులంతా సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి, స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పనిచేస్తున్నార న్నారు. వారి ఆలోచనలకు తగినట్టుగా అధికారులం తా కలిసి పని చేసినప్పుడే సత్ఫలితాలు వస్తాయ న్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా జిడిపి 11.2 శాతం ఉండగా, రానున్న ఏడాదిలో 15 శాతానికి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. అభివృద్ధి వైపు బాపట్ల జిల్లా అడుగులు వేయాలంటే క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చాలా ముఖ్యమన్నారు. నీతి






ఆయోగ్ సూచనలను పరిగణనలోకి తీసుకుని వాటికి అనుగుణంగా పని చేయాల్సి ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో సాగు విస్తరణం పెరిగితే, రసాయనాల వినియోగం పూర్తిగా అరికట్టవచ్చ న్నారు. సూర్యలంక, రామాపురం, మోటుపల్లి బీచ్‌లు అభివృద్ధి చెందితే స్వర్ణాంధ్ర ప్రదేశ్‌లో బాపట్ల జిల్లాను భాగస్వామ్యం చేయవచ్చన్నారు. పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. సమాజంలో ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ సమానంగా హక్కులు, వనరులు కల్పించడమే అంతిమ లక్ష్యమన్నారు. ప్రకృతి వ్యవసాయంలో 70 వేల ఎకరాలు ప్రస్తుతం సాగవుతుండగా రానున్న సంవత్సరంలో మరింత పెంచాలని చెప్పారు. పీఎం ఫసల్ బీమా పథకంపై అవగాహన కల్పించకపో వడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. ప్రీమియం సొమ్ము సకాలంలో చెల్లించేలా అవగాహన కల్పించాలన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రస్తుతం 1.42 లక్షల మంది లబ్ధిదారులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని, గడచిన ఆరేళ్లలో రూ.800 కోట్లు రైతులకు అందాయన్నారు. గతేడాది 1,29,502 టన్నుల రాయితీ ఎరువులు ఇవ్వగా, ఐదేళ్లలో 6,17,584 మెట్రిక్ టన్నుల రాయితీ ఎరువులు రైతులకు ఇచ్చామన్నారు. బిందు సేద్యంతో పంటల దిగుబడి గతేడాది 30% పెరిగిందన్నారు. తుంపర సేద్యంలో 3000 ఎకరాల విస్తీర్ణం లక్ష్యంగా ముందుకు సాగాల న్నారు. ఒంగోలు గిత్త ఎద్దుల జాతి వృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గడిచిన మూడేళ్లలో 9,418 కృత్రిమ పశుగర్భ దారుణతో పశువులు ఉత్పత్తి చేశామన్నారు. జిల్లాలో ప్రజల అవసరాలకు తగినట్టుగా పాల ఉత్పత్తి పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఉపాధి హామీ పథకం అమలులో నిధులు దుర్వినియోగంగాకుండా మిగతా 3లో



# కార్యకర్తలకు అండగా చంద్రబాబు, లోకేశ్

## కార్యకర్తల సంక్షేమం కోసం నిధి ఏర్పాటు

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షలు భీమా అందజేసిన మంత్రి స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: కార్యకర్తల కష్టాల్లో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి లోకేశ్ అండగా నిలుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కొండపి నియోజకవర్గం కామేపల్లి అగ్రహారానికి చెందిన టిడిపి కార్యకర్త తానికొండ వెంకటరావు కుటుంబ సభ్యులకు మంగళవారం నాడు తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి రూ.5 లక్షల కార్యకర్తల భీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్యకర్తల కష్టాల్లో చంద్రబాబు, లోకేశ్ అండగా నిలుస్తున్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం. ఈ సంక్షేమ నిధి ద్వారా కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు వారి పిల్లలకు విద్యను అందిస్తున్నాం. పార్టీ కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పనిచేసే కార్యకర్తలు టీడీపీ సొంతం. టీడీపీ రాజకీయ పార్టీ కాదు.. ఓ ఆత్మీయ కుటుంబం.పార్టీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా 70 లక్షల మంది కార్యకర్తలు అండగా ఉంటారు. కార్యకర్తలకు మంచి చేసే విషయంలో చంద్రబాబు, లోకేశ్ ఎప్పుడూ ముందే ఉంటారని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ సందర్భంగా తమ కుటుంబానికి అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామికి టీడీపీ కార్యకర్త వెంకట్రావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




# ఉచిత టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల దంపతులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉచిత టైలరింగ్ శిక్షణను మహిళలు సద్వి నియోగం చేసుకోవాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే దామచర్ల ఒంగోలులో పలు కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. ముందుగా నగరంలోని 15వ డివిజన్ అన్నవర ప్పాడులో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ సెంటర్స్ ప్రారంభోత్సవంలో దామచర్ల దంపతులు పాల్గొని ప్రారంభించారు. ముందుగా నిర్వహకులు దామచర్ల దంపతులను సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని 4వ డివిజన్ నందు ముస్లిం నాయుకురాలు షేక్ అరిఫా



నివాసంలో వారి కుటుంబ సభ్యులు హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన అదిల్ దావత్‌లో ఎమ్మెల్యే దామచర్ల పాల్గొని ప్రత్యేక ప్రదర్శనలు చేశారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.



# అట్టహాసంగా పి9 న్యూస్ ఛానల్ నూతన కార్యాలయం ప్రారంభం

**విభాగాలను ప్రారంభించిన జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో పి9 యూట్యూబ్ న్యూస్ ఛానల్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. అతిథులుగా విచ్చేసిన ఉమ్మడి జిల్లా మంత్రులు, శాసన సభ్యులు, ముఖ్య నేతలు, ప్రముఖులను ఛానల్ నిర్వహకులు కిరణ్ సాదరంగా ఆహ్వానం పలికారు. రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి వివిధ విభాగాలను ప్రారంభించారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల శాసన సభ్యులు ఎంఎం కొండయ్య, కనిగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పార్టీ ముఖ్యనేతలు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

# వైసిపి సభ్యత్వానికి ఛైర్మన్ జంజనం రాజీనామా



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు తన వైసిపి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఆ లేఖలో తాను తెలిపిన వివరాల ప్రకారం మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలియజేశారు. నేను నా వ్యక్తిగత కారణాల వలన వైసిపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని నాకు మీరు చీరాల పురపాల సంఘం చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించి చీరాల ప్రజలకు చేనేత వృత్తిదారులకు పరిపాలన పరంగా సేవ చేసే భాగ్యాన్ని కల్పించినందుకు గాను చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తికి, వైసివి నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబులకు, వైసిపి నాయకులు, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఇక అదే విషయాన్ని మాజీ మంత్రి, బాపట్ల జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు మేరుగా నాగార్జునకు,నియోజకవర్గం ఇంచార్జ్ కరణం వెంకటేష్‌లకు కూడా జతపరుస్తూ తన రాజీనామా లేఖ పంపించారు. దీంతో ఆయన గత నెల 30న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య సమక్షంలో టిడిపి పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం ఆయన వైసీపీకు రాజీనామా చేయటంతో టిడిపిలో చైర్మన్ హోదాలో ఉన్నారు. ఈ నేపథ్యంలో నేడు చైర్మన్ పై జరగనున్న అవిశ్వాసంలో కౌన్సిలర్ల ఓటింగ్ జరుగనున్న నేపథ్యంలో ఆయన ప్రస్తుతం టిడిపి చేరారు కాబట్టి అవిశ్వాసం వీగి చైర్మన్ పదవిలోనే ఉంటారా? లేక ఈపాటికి ఉన్న 22 మంది కౌన్సిలర్లు ఇతర అభ్యర్థిని ఎవరినైనా ప్రతిపాదన చేస్తారా? అనే ఉత్కంఠకు నేడు తెరపడనుంది.

## విజన్ టెక్ ఈపాస్ యంత్రాలను పంపిణీ చేసిన కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: మండలంలోని ఎరువుల డీలర్లకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఈ పాస్ యంత్రాలు అందజేశారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరం లో జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని ఎరువుల డీలర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా పరదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్, కంపెనీ వారి నుండి విజన్ టెక్ ఈ పాస్ యంత్రాలు అందజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి వై. రామకృష్ణ మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎరువుల అమ్మకాలు విధిగా ఈ పాస్ మిషన్ల ద్వారా జరగాలని, ఈపాస్ మిషన్ లో తమ అమ్మకాలను కచ్చితంగా నమోదు చూసుకోవాలని తెలియజేశారు. జిల్లాలోని ఎరువులు డీలర్లు అందరూ ఈ మిషన్ల ద్వారా ఎరువుల అమ్మకాలు జరపాలని సూచించారు. జిల్లాలోని ఈ పాస్ మిషన్లను ఎరువుల డీలర్లకు అందజేస్తున్నట్లు తెలిపారు. పరదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్ కంపెనీ యొక్క ప్రతినిధి, బాపట్ల జిల్లా ఎరువుల డీలర్ల అధ్యక్షుడు, బాపట్ల మండల ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## దయా బాబు అకాల మరణం పార్టీకి తీరని లోటు - ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం దగ్గు మల్లి వారి పాలెంకు చెందిన బాపట్ల పార్లమెంటు ప్రదాన కార్యదర్శి తానికొండ దయాబాబు ఆకస్మిక మరణ వార్త నన్ను తీవ్రంగా కలిచి వేసిందని అన్నారు బాపట్ల శాసనసభ సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు. దయాబాబు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు.వారి ఆత్మకు శాంతి కలగాలని బాధాతప్త హృదయంతో ప్రార్థిస్తున్నాను. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాను. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అడ్డగా ఉంటుందని తెలియజేశారు.

## సుబ్రహ్మణ్యంస్వామి క్షేత్రంలో జనసేన పూజలు





బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్ కి గట్టి గుణపాఠం చెప్పి దేశ సైన్యానికి నాయకత్వానికి దైవ బలం మెండుగా ఉండాలని కోరుతూ జనసేన పార్టీ తరపున షష్ఠ షణ్ముఖ క్షేత్రాలు ఇతర ఆలయాల్లో మంగళవారం పూజలకు ఆదేశించిన సందర్భంగా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండల బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో మోపిదేవి సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ , ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, కారుమూరి అంజేనేష్, పసుపులేటి మహేష్, తిరుమలశెట్టి సాగర్, కామిశెట్టి సాయిబాబు, పెద్ది నాగు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల భవితకు కిశోరి వికాసం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కౌమార బాలికల సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన కిశోరి వికాస కార్యక్రమంలో భాగంగా బాలికలకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు దోనేపూడి సెక్టార్ సూపర్వైజర్ ఫజరున్నీసా తెలిపారు.మంగళవారం కిష్కిందపాలెం అంగన్వాడీ కేంద్రంలో కిశోరి బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సమావేశంలో ఫజరున్నీసా మాట్లాడుతూ బాలికలు యుక్త వయస్సు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.చిరుధాన్యాలతో తయారు చేసే వంటకాల గురించి తెలిపారు.బాలికలు వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ముందుగా గ్రామంలో బాలికలు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు,కిశోరి బాలికలు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు పంపిణీ



నగరం, మేజర్ న్యూస్ : ప్రభుత్వం కౌలు రైతులకు అందజేసే పథకాలైన అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ పంట రుణాలు, పంటల భీమా, పంట నష్ట పరిహారం, పండిన పంట అమ్ముకునేందుకు సీసీఆర్‌సీ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అద్దంకివారిపాలెం, ధూళిపూడి నార్త్ సచివాలయాల పరిధిలో పంటసాగుదారుల హక్కు పత్రంపై అవగాహన సదస్సు మండల తహశీల్దారు జి. నాంచారయ్య అధ్యక్షతన నిర్వహించారు. మండల తహశీల్దారు నాంచారయ్య మాట్లాడుతూ సీసీఆర్‌సీ కార్డు తీసుకున్న కౌలు రైతులు 11 నెలల వరకు పండించే పంటపై హక్కు కలిగి వుంటారన్నారు. కౌలు రైతులకు ఈ కార్డులు అందజేసేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. సీసీఆర్‌సీ కార్డులను ఆయా సచివాలయాల్లోని గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందాలన్నారు. అనంతరం గ్రామంలో గుర్తించిన కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ఎన్. సత్యనారాయణ, అద్దంకివారిపాలెం సర్పంచ్ వి. పావని, సంగం డెయిరీ డైరెక్టర్ ఎన్‌వీకే ప్రసాద్, టీడీపీ నాయకుడు చలమయ్య, ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు వయో పరిమితి పెంచాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన గ్రీవెన్స్‌లో డిఎస్సీ అభ్యర్థులతో జిల్లా జాయింట్ కలెక్టరేట్ గోపాల కృష్ణకి అర్జీ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడు సంవత్సరాల తర్వాత విడుదలైన నోటిఫికేషన్‌కు నిరుద్యోగులు సన్నద్ధం అవ్వడానికి, పరీక్షకు కనీసం 90 రోజులను సమయం లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు, అలాగే వయోపరిమితి 44 సంవత్సరాలు కేటాయించడంతో ఇప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తూన్న వారిలో కొంతమంది వయోభారంతో ఇబ్బంది పడుతున్నటువంటి వారికి ఇది చాలా ఇబ్బంది కలిగినటువంటి విషయం, 47 సంవత్సరాలకు పెంచాలని అన్నారు. జిల్లాలో వయోపరిమితి పెరిగి అర్హత కోల్పోయిన వారు రెండు వేలకు పైన ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం 44 సంవత్సరాలు ఉన్న వయోపరిమితిని 47 సంవత్సరాలకు పెంచి, ప్రభుత్వ ఉద్యోగులకు సన్నద్ధ మవడానికి వయోపరిమితి పెంచిందన్నారు. ఆంధ్రాలో కూడా 47 సంవత్సరాల వరకు అవకాశం కల్పించాలని కోరుచున్నామన్నారు. అంతేకాకుండా నార్మలైజేషన్ రద్దుచేసి జిల్లాకు ఒకే పేపర్ నిర్వహించాలని అన్నారు. నార్మలైజేషన్ విధానం వల్ల ఒక మార్క్, అర మార్కులో అర్హత కోల్పోయినవారు వందల సంఖ్యలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం డివైఎఫ్ఐ నగరకార్యదర్శి వై.దానియేలు, మన్నం వెంకటరావు సురేంద్ర, వెంకట్, డిఎస్సీ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## బేతనీ కాలనీవాసులకు వైద్యపరీక్షలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఒకటో వార్డు బేతనీ కాలనీ లెప్రసి హాస్పిటల్ నందు లెప్రసీ వ్యాధిగ్రస్తులకు మంగళవారం డిపిఎంఆర్ మెడికల్ క్యాంప్ నిర్వహించినారు. ఈ మెడికల్ క్యాంపు నందు రైలు పేట యు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్, డిపిఎమ్ఓ రత్న మంజలి పాల్గొని వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్ష నిర్వహించి ఉచితంగా ఔషధాలు పంపిణీ చేశారు. ఈ క్యాంపులో డాక్టర్ మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు శారీరక శుభ్రత మంచి ఆహారం తీసుకోవడం మంచిదని సూచించారు. ప్రతి నెల బేతనీ కాలనీ ఆస్పటల్ నందు వ్యాధిగ్రస్తులకు డిపిఎమ్ఆర్ మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఏఎన్ఎంలు ఎం భాగ్యలక్ష్మి, కమల కుమారి, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



## పంటలపై విద్యార్థులకు అవగాహన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కావూరువారిపాలెం పంచాయితీలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఫీల్డ్ వర్క్‌లో భాగంగా రైతులను నేరుగా ఇళ్ల దగ్గర కలసి పంటలు పండించే విధానములో ఒక్కో పంటకు ఏ విధంగా ఖర్చవుతుంది అని అనే అంశాలపై రైతుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సందర్భంగా వేరుశనగ పంట, పచ్చిమిర్చి, మినుము పంటల సాగు, పెట్టుబడి, దిగుబడి, ఇతర విషయాలపై రైతులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రొఫెసర్, చీరాల వైయస్సార్ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎండల తీవ్రత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో సంచార మజ్జిగ చలివేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు.దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు,లారీ, బస్సు,ఆటో డ్రైవర్లకు చల్లటి మజ్జిగను ఉచితంగా అందిస్తున్నారు. మజ్జిగ కేంద్రాన్ని డాక్టర్ పెరుగు మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న నేపథ్యంలో డిహైడ్రేషన్ నివారించేందుకు మజ్జిగ వంటి ఆరోగ్యకరమైన పానీయాలు ఎంతో ఉపయుక్తం అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ హస్తం అధ్యక్షులు సుధీర్ బాబు,ట్రస్ట్ సభ్యులు బేబీ రాజ్, మోహన్ కుమార్, అక్బర్ వలి, భాస్కర్, కిషోర్ బాబు పాల్గొన్నారు.

## కమిటీ సభ్యులను అడిగితే మాజీ కెందుకు ఉలుకు : అడ్వకేట్ విన్నకోట



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల శ్రీమద్ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భవనారాయణ స్వామి గుడి జీర్ణోదరణ పనులు పూర్తయి రెండు సంవత్సరాలు అవుతున్న విరాళాల సేకరణ చేసిన కమిటీ లెక్కజమా తెలుపలేదని ప్రముఖ న్యాయవాది భావనారాయణ స్వామి భక్తుడు ఆలయానికి విరాళం ఇచ్చిన దాత అయిన విన్నకోట సత్య ప్రసాద్ పత్రిక ముఖంగా కమిటీని మే 10న ప్రశ్నించారు. దానికి ప్రతిస్పందనగా మాజీ ఎమ్మెల్యే బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి పత్రిక సమావేశం నిర్వహించి సేకరించిన వివరాలు ప్రతిదీ రూపాయితో సహా లెక్క ఉందని విన్నకోట సత్య ప్రసాద్ న్యాయవాదిగా తనకు పరిచయం ఉందని వ్యక్తిగతంగా మంచివాడని రాజకీయాల లబ్ధి కసం ఇలాంటి పత్రికా సమావేశాలు నిర్వహించారని తెలిపారు.

# నాటుసారా రహిత సమాజానికి కృషి చేయాలి

## మైలుచర్లలో గ్రామస్థులకు అవగాహన కల్పించిన అధికారులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు పంచాయతీ పరిధిలో అటవీప్రాంతమైన మైలుచర్ల గ్రామాన్ని నాటుసారా రహిత గ్రామంగా తీర్చిదిద్ది నాటుసారా సమాజానికి సమన్వయంతో అందరూ కలిసికట్టుగా కృషిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని ప్రకాశం జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సయిజ్ ఎన్ఫోర్మెంట్స్ వింగ్ అధికారిణి కె.విజయ, సూపరెండేంట్ షేక్ ఖాజామోహిద్దీన్ పలువురు అధికారులు అన్నారు. మంగళవారం మండలంలోని వి.బైలు పంచాయతీ మైలుచెర్ల గ్రామంలో నాటుసారా వలన జరిగే దుష్పరిణామాలు నష్టాలు ఆరోగ్యపరమైన సమస్యలు గురించి నవోదయం2 కింద మండల నాయకులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముందుగా మైలుచెర్ల గ్రామంలో జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు పోలీసు



సిబ్బంది, ఎక్సయిజ్ అధికారులు డ్రోన్ కెమెరాతో గ్రామంలో నాటుసారా బట్టీలు గుర్తించి గ్రామానికి సమీపంలో అటవీప్రాంతంలో నాటుసారా తయారీకి వినియోగించే డ్రమ్ములను నాయకులతో కలిసి అధికారులు ధ్వంసం చేశారు. అనంతరం గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామంలో నాటుసారా తయారీ సేవించడం అమ్మడంగాని చేయమని గ్రామస్థులతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సయిజ్ ఒంగోలు అధికారులు కె.విజయ, షేక్ ఖాజామోహిద్దీన్, డి.బాలయ్య, జనార్ధనరావు, ఎర్ర వెంకట్, కనిగిరి ఎక్సయిజ్ అధికారులు ఆర్.విజయభాస్కరరావు, టీడీపీనేత దొరతిరపతయ్య, సి.ఎస్.పురం పోలీసు సిబ్బంది, అటవీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.





## మల్లవరం శ్రీవేంకటేశ్వరస్వామి పూజలో దామచర్ల దంపతులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: మద్దిపాడు మండలం మల్లవరంలోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా మంగళవారం జరిగిన పూజల్లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం యరజర్ల గ్రామం ఏండ్లూరి విజయ్ కుమార్ కుమార్తె వివాహ రిసెప్షన్‌కు శాసనసభ్యులు బిన్ విజయ్‌కుమార్‌తో కలిసి హాజరయ్యారు.



## స్వామి ఆదిలక్ష్మమ్మ మృతికి ఎమ్మెల్యే కందుల సంతాపం

పొదిలి, మేజర్‌న్యూస్: టిడిపి సీనియర్ ఆర్యవైశ్య నాయకులు స్వామి రాజా, స్వామి రవికిశోర్‌ల మాతృమూర్తి ఆదిలక్ష్మమ్మ మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వామి ఆదిలక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆది లక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, పట్టణ కుద్దూస్ మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి,మాజీ ఎంపిటిసి డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, జిల్లా కార్యదర్శి ఎర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష తదితరులు ఉన్నారు.

## నీలం కృషితో సాలమ్మ కుటుంబానికి రూ.8.25 లక్షల రిలీఫ్ మంజూరు

ఒంగోలు, మేజర్‌న్యూస్: బేస్తవారిపేట పోలీస్‌స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సత్తెనపల్లి సాలమ్మ ఇతర కులాలచే వేధించబడి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో దళిత నేత నేలం నాగేంద్రరావు కృషితో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా రూ.8.25 లక్షల రిలీఫ్ మంజూరు చేశారు. సత్తెనపల్లి సాలమ్మ భర్త సత్తనపల్లి రంగయ్య హెూంగార్డుగా పని చేస్తూ మరణించిన తర్వాత ఆ పోస్టును సత్తెనపల్లి సలమ్మ బేస్తవారి పేట పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తుంది. సత్తెనపల్లి సాలము స్వగ్రామం అరటివీడు మండలం బోగో లు గ్రామానికి చెందినది. హెూం గార్డ్ నెంబర్ 32 నంబరుతో సత్తెనపల్లి సాలమ్మ బేస్తవారిపేట పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా పని చేస్తూ తన ఇద్దరు కుమారులతో జీవిస్తుంది. ఈ క్రమంలో పెద్ద కుమారుడైన వినయ్ కాకినాడలో పోలీస్ కోచింగ్ తీసుకుంటూ తన సన్నిహితురాలైన మాదాసి వెంకట మౌనిక బలిజ కులానికి చెందిన అమ్మాయిని ప్రేమించిన నేపథ్యంలో వాళ్ళిద్దరూ ఊరు వదిలి వెళ్ళిపోయారు. తీవ్రమైన ఒత్తిడితో అమ్మాయి తరపు వారు వేధించడంతో సాలమ్మ తన కొడుకుని, మౌనికను పిలిపించి మౌనికను వారి తల్లిదండ్రులకు అప్పచెప్పారు. ఈ క్రమంలో జరిగిన ఇరువురు మధ్య జరిగిన గోడవుల నేపథ్యంలో సాలమ్మ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం తెలుసుకున్న దళిత నీలం నాగేంద్రరావు స్పందించి సాలమ్మ ఘటనలో రిలీఫ్ ఇవ్వాలని అప్పటికలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు మూడేళ్ల తర్వాత కలెక్టర్ తమీమ్ అన్సారియా సాలమ్మ కుమారులు ఇద్దరు నవీన్ వినాయ్‌లకు మంజూరు చేశారని దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్రరావు తెలియజేశారు.

## టిడ్కో గృహాలను కేటాయించాలి: బి.ఆర్ గౌస్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : టిడ్కో గృహాలను పూర్తిచేసి పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ అన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఒంగోలు నగరంలో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల గృహాల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మించ తలపెట్టిన టిడ్కో గృహాలు 6000 మంది లబ్ధిదారుల కొరకు స్థల సేకరణ జరిగి, నిర్మాణం మొదలుపెట్టి దాదాపు పూర్తికావచ్చిన, ఎన్నికల నెపంతో ఆనాడు టీడీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించకుండా ఎన్నికలకు వెళ్లిందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గృహ నిర్మాణాలను నత్త నడకన కొనసాగించిందని తెలిపారు.



## జిల్లా జేపసి అమరావతి మహిళా విభాగం సమావేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం మంగళవారం ఒంగోలులోని రెవెన్యూ భవన్‌లో సమావేశం అయ్యారు. సంఘ బలోపేతానికి కృషి చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో పంచాయతీ శాఖ నుండి ఆర్. పద్మ, డిఎల్‌పిఓని మున్సిపల్ శాఖ నుండి కేఎల్ సుకన్యని ఔట్సోర్సింగ్ విభాగం నుండి లావణ్య, విశ్రాంత ఉద్యోగుల విభాగముల నుండి బి. జయమ్మలను తీసుకొనుటకు నిర్ణయించారు. ఈ సమావేశం నందు ఏపీ జెఏసి అమరావతి మహిళా విభాగం జిల్లా చైర్ పర్సన్ జయలక్ష్మి జనరల్ సెక్రెటరీ శ్రీదేవి కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

# జిల్లాలో కేంద్ర పథకాల పురోగతిపై సమీక్ష

**మొదటి పేజీ తరువాయి** అధికారులు పనిచేయాలని తెలిపారు. గతేడాదిలో 65లక్షల పనిదినాలతో రూ.195 కోట్లు వినియోగించాలని లక్ష్యం కాగా, రూ.182 కోట్లు ఖర్చు చేయడం ఏమిటని ప్రశ్నించారు. మెటీరియల్ కాంపోనెంట్‌లోనూ రూ.110 కోట్లు లక్ష్యం కాగా, రూ.90 కోట్లు వెచ్చించటమేమిటని ఆరా తీశారు. పూర్తిస్థాయిలో లక్ష్యాలను చేరుకోలేకపోవడంతో జిల్లాకు రావలసిన నిధులు కోల్పోయామని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల జాప్యంతో రూ.56 కోట్లు నిధులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదేళ్లలో మెటీరియల్ కాంపోనెంట్ వ్యయం ద్వారా కల్పించిన ఉపాధి పనులలో ఆస్తుల నాణ్యత, నిబంధనలకు విరుద్ధంగా చేసిన వ్యయం పైనా విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. కూలీలకు పని దినాలు కల్పిస్తూ అమృత్ సరోవర్, పశువుల షెడ్, ఇంకుడు గుంతల నిర్మాణంలో లక్ష్యాలు చేరుకోవాలన్నారు. అర్హత కలిగిన కుటుంబానికి నిర్దేశిత 100 రోజుల పనిదినాలు కల్పించాల్సి ఉండగా, సగటున కేవలం 40 రోజుల పనిదినాలు మాత్రమే కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. లక్ష్యాలను అధికంగా నిర్దేశించుకున్నప్పుడే పేదలకు కనీసం పని దినాలు కల్పించే అవకాశం ఉంటుందన్నారు. జలవనరులు అందుబాటులో లేకుండా గృహాలకు



ట్యాప్ కనెక్షన్ ఇస్తే ఏం ప్రయోజనమని 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ ప్రశ్నించారు. గడిచిన ఐదేళ్లలో రూ.587.56 కోట్ల నిధుల అంచనాతో 1,420 పనులను మంజూరు చేస్తే, కేవలం రూ.38.77 కోట్ల విలువైన 325 పనులు పూర్తి చేయడమేమిటిని ఆరా తీశారు. పర్యాటకంగా బాపట్లను అభివృద్ధి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కేంద్ర ప్రాయోజిత స్వదేశీ దర్శన్ పథకం కింద సూర్యలంక బీచ్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ.97.52 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. సూర్యలంక, రామాపురం బీచ్‌ల బ్లూ ఫ్లాగ్ స్టేటస్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సిపిఓ కె శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యనిమిత్తం ఆర్థిక సాయం

వేటపాలెం, మేజర్‌న్యూస్: అనారోగ్య సమస్యతో బాధపడుతున్న చల్లారెడ్డి పాలెం గ్రామస్తులు కొండూరి భూసెమ్మ వైద్య సదుపాయం నిమిత్తం రూ.5లక్షలను, పందిళ్ళపల్లి గ్రామస్తులు పి.శిరీష వైద్య సదుపాయం నిమిత్తం రూ.50వేలును, ఎల్‌ఓసి ద్వారా సీఎం సహాయ నిధి నుండి మంజూరు చేయించిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య బాధితులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## శాఖా గ్రంథాలయంలో శిక్షణ తరగతులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శాఖా గ్రంథాలయంలో ఉచిత వేసవి శిక్షణ తరగతులలో విద్యార్థినీ విద్యార్థులు 24 మంది మొదట విద్యార్థిని విద్యార్థుల చేత పుస్తక పఠనము చేయించడం జరిగింది. తదుపరి చెస్ ప్రోగ్రాం తదుపరి డాన్స్ ప్రోగ్రాం, మ్యాథ్స్ నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం అన్నిటికి ఫ్యాకల్టీ జే. శ్రీనివాసరావు, గ్రంథ పాలకుడు డి.వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

**ONGOLE MUNICIPAL CORPORATION**

**E-Procurement Tender Notice No. - 177 to 214/2025-26, Dt. 13-05-2025**

| | | 177 to 182 / 2025-26 | 183 to 212 / 2025-26 | 213 to 214 / 2025-26 |
|---|---|---|---|---|
| 1. | Number of Works | 6 | 30 | 2 |
| 2. | Total value of works | Rs. 32.00 Lakhs | Rs. 246.37 Lakhs | Rs. 55.40 Lakhs |
| 3. | Download Start Time | 14.05.2025 @ 4.00 PM | 15.05.2025 @ 4.00 PM | 14.05.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | 19.05.2025 @ 4.00 PM | 22.05.2025 @ 4.00 PM | 28.05.2025 @ 4.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph : 98499 06599

Executive Engineer,
Ongole Municipal Corporation.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# లేఅవుట్లలో నిబంధనలు పాటించాలి: కలెక్టర్





సూర్య ప్రతినిధి బాపట్ల: లేఅవుట్ల క్రమబద్ధీకరణలో నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు.మంగళవారం, స్థానిక కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో బాపట్ల మున్సిపాలిటి, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లే అవుట్ ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. 2019 నుండి మున్సిపాలిటీ, బావుడా పరిధిలోని తొమ్మిది మండలాలలో మొత్తం 183 అనధికార లేఅవుట్లను గుర్తించి వాటి వివరాలను డిటిసిపికి పంపటమైనదని అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అందులో 86 లే అవుట్లను 22ఎ కింద గుర్తించి రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కు పంపడమైనదని మిగిలిన 97 లేఅవుట్లను సబ్ డివిజన్లుగా చేసి పంపాలని వాటిని తిప్పి పంపారని వారు కలెక్టర్ కు వివరించారు. 97 లేఅవుట్లకు సంబంధించి సర్వే నెంబర్ల వారీగా ఆయా తహసిల్దారులతో సబ్ డివిజన్ చేయించి వాటి వివరాలను బావుడాకు తెలియజేయాలని రెవెన్యూ డివిజన్ అధికారులను ఆదేశించారు. ఆ వివరాలను డిటిసిపికి పంపి వాటిని రిజిస్ట్రేషన్ చేయకుండా చర్యలు తీసుకోవాలని బావుడా అధికారులను ఆదేశించారు. అనధికారిక 183 లే అవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి సానుకూలంగా, సలహాలతో డిటిసిపికి అనుమతుల కొరకు లేఖ రాయాలని బావుడా అధికారులను సూచించారు. కొత్త లే అవుట్ల అనుమతులకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలలో, పంచాయతీలలో గృహ నిర్మాణాలకు అనుమతులకు సంబంధించి ప్రభుత్వం సూచించిన నియమాలను పి పి టి ద్వారా బావుడా అధికారి వివరించారు. ఎవరైనా గృహాలు నిర్మించుకోవాలను కునేవారు వారి దరఖాస్తులను పంచాయతీరాజ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా మాత్రమే చేసుకోవాలన్నారు. Dtcp.ap.gov.in, portel.apdms.gov.in ద్వారా జిల్లాలో అప్రూవ్డ్ లేఅవుట్ల వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. లేఅవుట్లు వేసే వారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు ప్రకారం వేసుకోవాలని లేఅవుట్ల యజమానులకు సూచించారు. నిబంధనల మేరకు లేఅవుట్లు వేసుకునే వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆటంకం ఉండదని, వారు నిస్సందేహంగా వ్యాపారం చేసుకోవచ్చని అన్నారు. లేఅవుట్లు వేయాలి నిర్మాణాలు జరగాలని తెలిపారు. డిపిఓ ప్రభాకర్, బాపట్ల, చీరాల,రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, బాపట్ల, రేపల్లె,అద్దంకి, చీరాల మున్సిపల్ కమిషనర్లు, బావుడా ప్లానింగ్ అధికారి షేక్ ఖలీషా, లైసెన్స్ టెక్నికల్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులలో పారదర్శకత పాటించండి: ఎమ్మెల్యే


మార్కాపురం, మేజర్న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ద్వామా పిడి, నాలుగు మండలాల ఏపీవోలు, ఈసీలు, టిఏలు, సిఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ వాసనల నుండి కొందరు అధికారులు బయటకు రాలేదని తక్షణమే తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని వారికి సూచించారు. ద్వామా ఉద్యోగులు అత్యంత పారదర్శకతతో గ్రామాల్లో పనిచేయా లని, ప్రజలకు సాధ్యమైనంత ఎక్కువ రోజులు పని దినాలు కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పనులలో మా ర్కాపురం నియోజకవర్గాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా ఉద్యోగులు కృషి చేయాలని వారికి సూచించారు.

## కన్నుల పండువగా ప్రసన్నాంజనేయస్వామి ఆలయ జీవధ్వజము ఊరేగింపు



అద్దంకి, మేజర్న్యూస్: ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్టించేందుకు నూతన జీవధ్వజమును అద్దంకి పట్టణంలో మంగళవారం రాత్రి ఊరేగింపు నిర్వహించారు. రాతిముఖమండపం నిర్మాణం చేపట్టిన కారణంగా పాత జీవధ్వజము స్థానంలో నూతన జీవధ్వజాన్ని దాతలు మేదరమెట్ల శంకరారెడ్డి, రాజశేఖరరెడ్డి, చంద్రశేఖరరెడ్డి కుటుంబీకులు ఏర్పాటుకు ముందుకొచ్చారు. ఆమేరకు పక్షం రోజుల నుంచి సంబారిపాలెం వద్ద జీవధ్వజము తయారు చేసే పనుల్లో నిపుణులు కృషి చేశారు. మంగళవారం సాయంత్రం నూతన జీవధ్వజముకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రత్యేక వాహనంలో ఉంచి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శింగరకొండకు తరలించారు. కార్యక్రమంలో దాత కుటుంబీకులతో పాటు సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు, సందిరెడ్డి శ్రీనివాసరావు, సందిరెడ్డి రమేష్, చుండూరి మురళీసుధాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## మారుతీభవన్‌కు దాతల విరాళాలు



అద్దంకి, మేజర్న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం పరిధిలోని మారుతీభవన్ లోని గదుల ఆధునీకరణకు కొంగపాడుకు చెందిన దాతలు విరాళాలు అందించారు. గ్రామానికి చెందిన కరి రామకృష్ణయ్య ఆదెమ్మ కుమారుడు మాజీసర్పంచి వెంకటసుబ్బారావు-సుబ్బాయమ్మల తరపున రూ.1.25 లక్షలు, నల్లా హను మయ్య-కాశమ్మ కుమారుడు కోటయ్య సీతమ్మల తరపున రూ.1.25 లక్షలు విరాళం అందించారు. మొత్తం రూ.2.50 లక్షలను రెండు కుటుంబాల తరపున వారి బం ధువులు కరి హనుమయ్య-రాధిక దంపతులు మంగళ వారం అందించారు. ఆమేరకు సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు తగు రశీదు, స్వామి వారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు, కుంభాభిషేకం ఆహ్వాన పత్రికను అందించారు.

## శ్యామల కాశిరెడ్డికి టిడిపి నేతలు అభినందనలు



వెలిగండ్ల, మేజర్న్యూస్: మండలంలోని వెదుళ్ళ చెరువు గ్రామానికి చెందిన కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్యామల కాశిరెడ్డి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా మండల కేంద్రమైన వెలిగండ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మండలంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిలకల వెంకటేశ్వరరెడ్డి, చిలకల కృష్ణారెడ్డి, రావి శ్రీనివాసులు, కొండు భాస్కర్ రెడ్డి, సర్పంచ్ బొబ్బ రమణారెడ్డి మీనిగా కాశయ్య, కేసరి రమణారెడ్డి మాజీ సర్పంచ్ సాన జైపాల్ రెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి (పైలట్) తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మంత్రులు ఆనం నారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి జిల్లాలోని శాసనసభ్యులకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకరిస్తానని తెలిపారు. అనంతరం మండలంలోని పలు ప్రజా సమస్యలపై మండల పరిషత్తు అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, తహసిల్దార్ వాసుని మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కలవడం జరిగింది, ఆయన వెంట మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి ( పైలట్ ) చోడవరం మాజీ సర్పంచ్ సాన జైపాల్ రెడ్డి, ముక్కు రఘురాం రెడ్డి, ముక్కు నారాయణరెడ్డి గుంటక నాగార్జున రెడ్డి, గుంటక పరమేశ్వరరెడ్డి ఇతర నాయకులు ఉన్నారు.




## ఆంజనేయస్వామికి పుష్పయాగం

కర్లపాలెం, మేజర్న్యూస్: కర్లపాలెం సత్యసాయిబాబా మందిరంలో హనుమాన్ జయంతి మండల పూజలు 32 వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా ఆలయ పూజారి పరిమి శివన్నారాయణ ఆధ్వర్యంలో పుష్పయాగం నిర్వహించారు. తుమ్మల శ్రీనివాసరావు, రాఘవేంద్రరావు, బొమ్మిశెట్టి శివ సత్యనారాయణ, విజయకాంత్ దంపతులు హనుమాన్ చాలీసా ,పుష్పయాగం పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు విజయలక్ష్మి, పెబ్బిశెట్టి సువర్చలదేవి, శ్వేత, అనూష,రాజేశ్వరి ,తునుగుంట్ల బుల్లబ్బాయి,కొల్లిపర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## దయా బాబుకు నివాళులర్పించిన ఎంపి

బాపట్ల టౌన్, మేజర్న్యూస్: తెదేపా నాయకుడు బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయా బాబు సోమవారం సాయంత్రం అనారోగ్యంతో అకాల మరణం పొందారు. పఠాన్ రాజేష్ ద్వారా సమాచారం తెలుసుకొని మంగళవారం ఉదయం దయాబాబు పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్.

# నేటి నుంచి మహాదివ్య కుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభం





అద్దంకి, మేజర్న్యూస్: దక్షిణ భారతదేశంలోని అత్యంత మహిమాన్విత క్షేత్రముగా సింగరకొండ విరాజిల్లుతుంది. పిలిచిన పలికే దైవంగా భక్తుల పాలిట కల్ప వృక్షంగా భక్తుల మనోభీష్టములు నెరవేర్చుతూ భక్తులచే విశేషముగా పూజలందుకొనుచున్నారు. ఆలయానికి సెంటు భూమి కూడా లేనప్పటికీ భక్తులు అందించే కానుకలు, ఆలయ ప్రాంగణంలోని దుకాణాల రూపంలో వచ్చే ఆదాయంతో ఆలయ అభివృద్ధి జరుగుతుంది. ఇంతటి మహిమాన్విత క్షేత్రం సింగరకొండ ఆలయ ప్రాంగణాన్ని పూర్తిగా రాతి మండపంతో నిర్మించాలని భావించిన పాలకులు 2022లో శంకుస్థాపన చేశారు. 6.83 కోట్ల అంచనా తో నిర్మాణాలను పూర్తి చేయడం జరిగింది. ఈనెల 19వ తేదీన ఆలయ మహాకుంభాభిషే కానికి ముహూర్తం నిర్ణయించగా ఇప్పటికే అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేశారు. 19వ తేదీ జరగనున్న కృష్ణ యజుర్వేద హవన సహిత మహా కుంభాభిషేకానికి శృంగేరి పీఠ ఉత్తరాధికారి విధుశేఖర భారతి స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు తెలిపారు. యంత్రస్థాపన, జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట, విమాన శిఖర, కుంభాభిషేకం కార్యక్ర మాలు అత్యంత వైభవోపే తంగా నిర్వహించను న్నారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

### నేటి కార్యక్రమాలు....

రాతి ముఖ మండపం ప్రధాన దాతలుగా నిలిచిన కోటా శ్రీనివాస్ కుమార్, నల్లమలపు విజయభాస్కర్ రెడ్డి, కాట్రగడ్డ అనిల్ కుమార్, గుంజి కృష్ణారావు, ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు దంపతులు సంకల్ప దీక్ష చేపట్టనున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రధాన ఆలయాల నుంచి వచ్చిన యాగ్నీకులు ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచన, రుత్విక్ వరుణ, దీక్షా ధారణ, పంచగవ్య ప్రాసన తదితరాలను నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు క్షేత్రపాలక మండపారాధన, నవగ్రహ మండపారాధన, అంకురార్పణ, అగ్ని మధనం, కుండ సంస్కారం, బలిహరణ, మంత్రపుష్పములు వంటి కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం జరిగే గణపతి పూజతో మహా కుంభాభిషేకం కార్యక్రమాలు ప్రారంభమైనట్లేనని ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడు తెలిపారు.

# ఘనంగా శిద్దా వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు

-రక్తదాన శిబిరం ఏర్పాటు
-చలివేంద్రం ప్రారంభం
-బోనస్ పంపిణీ కార్యక్రమం



చీమకుర్తి, మేజరన్యూస్: కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక కృష్ణ సాయి గ్రానైట్స్ కంపెనీ ఆవరణలో కార్మికుల మధ్య ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన తల్లి శిద్దా హైమావతి, సతీమణిశిద్దా సూరి కుమారి, శిద్దా ఆశిష్‌లతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. జిజిహెచ్ ఎస్ వైద్యులు మహేష్వే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని శిద్దా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈసందర్భంగా 30మంది రక్తదానం చేశారు. ఒంగోలుబికర్నూల్ రోడ్డు పక్కన కార్మికులు, పాదచారులు దాహార్తి కోసం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శిద్దా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంపెనీ ఉద్యోగులకు కార్మికులకు బోనసును అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసీపీ మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రతినిధులు డి.రామచంద్రారెడ్డి, ఆర్ రాజా, రాంబాబు, టీవీ మురళీమోహన్రావు, బి కమలాకర్, అప్పారావు, ఆంజనేయులు, సలీం, శివ, సురేష్ , సంతనూతలపాడు మాజీ సర్పంచ్ ఆ రంకారావు, ఆర్ యోగయ్య పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికత తిరునాళ్లలో నిర్వహణ





తిరునాళ్లలో డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించిన సిఐ
డ్రోన్ సహాయంతో గొడవ జరుగుతున్న ప్రదేశానికి సిబ్బందిని పంపించిన సిఐ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఆధునిక సాంకేతికతను ఉపయోగించి తిరుణాళ్లను దర్శి సిఐ వై.రామారావు నిర్వహించారు. మండలంలోని మారెళ్ళ గ్రామంలో గల శ్రీ అంకాలమ్మ తల్లి తిరునాళ్ల మహెూత్సవం సోమవారం రాత్రి జరిగింది. తిరునాళ్ల మహెూత్సవ సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభను గ్రామస్తులు ఏర్పాటు చేశారు. తిరునాళ్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరా సహాయంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. మారెళ్ళ సెంటర్ దేవాలయం వద్ద ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా డ్రోన్ కెమెరా సాయంతో సీఐ రామారావు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ప్రభవద్ద ఎటువంటి ఎటువంటి గొడవలు అల్లర్లు జరగకుండా డ్రోన్ కెమెరా సాయంతో వీక్షించారు. ప్రభవద్ద నుండి సుమారు రెండు పర్లాంగల దూరంలో యువత ఘర్షణ పాతాన్ని డ్రోన్ కెమెరాలో గుర్తించి మండలంలో ఎస్సై కే.కమలాకర్ తాళ్లూరు సాయిమల్లికార్జున్ సిబ్బందిని వెంటనే అప్రమత్తం చేసి అక్కడికి పంపించారు. అదేవిధంగా సెంటర్లో దేవాలయం వద్ద రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రోన్ కెమెరాల వీక్షిస్తూ సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. తిరునాళ్లకు వచ్చిన మహిళలు భక్తులు ఎంత ప్రశాంతంగా తిరునాళ్ల జరగటం చాలా ఆనందంగా ఉందన్నారు. ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగకుండా అల్లర్లు జరగకుండా శాంతిభద్రతలను నిర్వహించిన సీఐ వై.రామారావు, ఎస్సైలు కమలాకర్, మల్లికార్జున్, సిబ్బందిని ప్రజలు అభినందించారు.



## ఘనంగా పాఠశాల సంసిద్ధత మేళా

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఐటీసీ బంగారు భవిష్యత్, ప్రథమ్ వారి సహకారంతో చీరాల పట్టణంలోని సీ సెక్టార్ పరిధిలోని తూర్పు కాపుల వీధిలో వేటపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధత మేళా మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేటపాలెం ఐసీడీఎస్ సీడీపీవో టి.ఝాన్సీ పాల్గొని ఈ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీవో ఝాన్సీ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల అభివృద్ధి స్థాయిని స్వయంగా పరిశీలించి వేసవి సెలవుల్లో ఇంట్లో అందుబాటులో ఉండే వస్తువులతో అభ్యసనం చేయు విధానాన్ని వివరించారు. పిల్లల ఆసక్తిని బట్టి కార్యక్రమాలను నిర్వహించడం వలన వారిలో ఉత్సాహం, ఉల్లాసం, జిజ్ఞాస పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పిల్లల భవిష్యత్ కోసం చేసిన వినూత్న ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. 40మంది చిన్నారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత, ప్రథమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పి. త్రివేణి, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## చీమకుర్తి ఆర్టీసీ సమస్యలను జోనల్ చైర్మన్ దృష్టికి

ఆటోలతో ఆర్టీసీ ఆదాయానికి గండి
స్టాండింగ్ సూపర్వైజర్లను నియమిస్తే ఆర్టీసీకి ఆదాయం పెరుగుతుంది
స్పందించిన జోనల్ చైర్మన్ త్వరలో చీమకుర్తి ఆర్టిసి బస్టాండ్ సందర్శిస్తా



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఒంగోలు వైపు వెళ్లే ప్రయాణికులు ఎక్కువమంది ఉండడంతో.. ఆటోలు ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ఆర్టీసీ ఆదాయానికి భారీగా గండిపడుతుంది. గతంలో బస్టాండ్ సెంటర్లో ఉండే స్టాండింగ్ సూపర్వైజర్ లు ఆటోలు లేకుండా చేస్తూ ప్రయాణికులను ఆర్టీసీ బస్సుల్లో ఎక్కిస్తూ ఆదాయాన్ని పెంచేవారు. సుమారు రెండు సంవత్సరాలుగా స్టాండింగ్ సూపర్వైజర్లు లేకపోవడంతో చీమకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నట్లు, ఆర్టీసీ ఆదాయానికి గండీ పడుతుందనే విషయాన్ని ఒంగోల్ వచ్చిన ఏపీఎస్‌ఆర్టీసీ,నెల్లూరు జోన్ డైరెక్టర్, జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి దృష్టికి చీమకుర్తి సూర్య రిపోర్టర్ రమణ తీసుకెళ్లారు. జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి స్పందిస్తూ త్వరలోనే చీమకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మిక తనిఖీ చేసి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. చీమకుర్తి బస్టాండ్‌సెంటర్లో ఆర్టీసీబస్సులు ఎక్కడానికి ప్రయాణికులు నానా కష్టాలు పడుతున్నారు. ఒంగోలు వైపు వెళ్లే ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల కోసం ఎదురు చూస్తుంటారు. ఆర్టీసీ బస్సులు రాగానే ఆటోవాలాలు ఆర్టీసీ బస్సులకు అడ్డంగా పెట్టి ఒంగోలు వైపు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఒంగోలు వైపు వెళ్లే ప్రయా ణికులు ఎక్కువమంది ఉండటంతో ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ఆర్టీసీ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఆటోవాలాలు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఆర్టీసీ బస్టాండ్‌లో స్టాండింగ్ సూపర్వైజర్లును నియమించాలని స్థానికులు కోరుతున్నారు. జోనల్ చైర్మన్ వెంట బిజెపి జనరల్ సెక్రెటరీ విజయ రావు, ఆర్టీసీ నాయకులు ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసంతో బాలిక భవిష్యత్తుకు పునాది



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక మెయిన్ స్కూలు వద్ద ఉన్న అంగన్వాడి కేంద్రంలో కిశోరి వికాసం కార్యక్రమం ద్వారా బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మ అన్నారు. 'కిశోరి వికాసం'తో బాలిక భవిష్యత్తుకు పునాది కార్యక్రమాన్ని ప్రారంభించారు. కిశోరి వికాసం కార్యక్రమం ద్వారా బాలికల బంగారు భవిష్య త్తుకు పునాది వేస్తుందని అన్నారు. మంగళవారం. ఆమె మాట్లాడుతూ బాలికలు, మహిళల, ఉజ్వల్ భవిష్యత్తుకు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని సూపర్వైజర్ అంజమ్మ అన్నారు. ఆడపిల్లల ఉజ్వలమైన ఆరోగ్యవంతమైన. భవిష్యత్తుకు కిషోరి వికాసం కార్యక్రమాన్ని ఆమె ప్రారభించారు. కిశోరి వికాసం గురించి ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుప రచడానికి ఓ మంచి అవకాశంమన్నారు. బాలికలకు విద్య ఆరోగ్య భద్రత ఆర్థిక స్వావలంబన మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పి.అమలాదేవి, పి.బిబి అనూష, మహిళా పోలీస్ అనంతలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల సంసిద్ధత మేళా



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఐటీసీ బంగారు భవిష్యత్, ప్రథమ్ వారి సహకారంతో చీరాల పట్టణంలోని సీ సెక్టార్ పరిధిలోని తూర్పు కాపుల వీధిలో వేటపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధత మేళా మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేటపాలెం ఐసీడీఎస్ సీడీపీవో టి. ఝాన్సీ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల అభివృద్ధి స్థాయిని స్వయంగా పరిశీలించి వేసవి సెలవుల్లో ఇంట్లో అందుబాటులో ఉండే వస్తువులతో అభ్యసనం చేయు విధానాన్ని వివరించారు. పిల్లల ఆసక్తిని బట్టి కార్యక్రమాలను నిర్వహించడం వలన వారిలో ఉత్సాహం, ఉల్లాసం, జిజ్ఞాస పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పిల్లల భవిష్యత్ కోసం చేసిన వినూత్న ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. 40మంది చిన్నారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత, ప్రథమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పి. త్రివేణి, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## రామచంద్రయాదవ్‌ని కలసిన కరేడు గ్రామ రైతులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ పుంగ నూరులో 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఆధ్వర్యంలో కరేడు గ్రామ రైతులు మంగళవారం కలిశారు.ఇండో సోలార్ పరిశ్రమ కోసం రైతుల వేల ఎకరాలు ప్రభుత్వం పరిశ్రమకు కట్టబెడుతున్న సందర్భంగా రైతులకు మద్దతుగా నిలిచి రైతుల పక్షాన పోరాడాలని కోరారు. త్వరలో కరేడు గ్రామంలో పర్యటించి రైతులకు మద్దతుగా ఉంటానని చెప్పడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి

పొదిలి, మేజర్‌న్యూస్:
మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఈదర విజయ లక్ష్మి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీ డీవో విజయలక్ష్మిని సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## చేనేతల విద్యుత్తు రాయితీ పథకానికి అర్జీల స్వీకరణ



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని దేవాంగపురి పంచాయతీలో పంచాయతీ సెక్రటరీ మందలపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేనేతల విద్యుత్తు రాయితీ 200 యూనిట్స్ పథకానికి అర్జీలు స్వీకరించే కార్యక్రమం మంగళవారం ప్రారంభించినారు. ఈ పథకంలో చేనేత కార్మికులు దాదాపు 350 మంది పైగా నమోదు చేసుకున్నారు.చేనేతలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి ఎన్నికల హామీల్లో భాగంగా నెలకు 200 యూనిట్ల వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరుగుతుందుని సెక్రటరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాంగపురి వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్స్ అసిస్టెంట్ తదితరు పంచాయతీ సిబ్బంది, నాయకులు సిద్ది బుచ్చేశ్వరరావు, సజ్జా బాలనందం, ఉప్పుగంటి సాంబశివరావు, నాసిక శివాజీ, గుత్తి బాల సుబ్రహ్మణ్యం, పృథ్వి లలిత కుమార్, పృథ్వి వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ తోట కోటేశ్వరరావు, గ్రామ ప్రజలు, మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై కళాజాతార బృందం అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ప్రకాశం జిల్లా వారు సంయుక్తంగా ఈనెల 13 నుండి 24వ తేది వరకు వీధి నాటకములు ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన చేయటం కొరకు కళ జాతర బృందంతో ఈ కార్యక్రమాన్ని డాక్టర్ వెంకటేశ్వర్లు డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, జిల్లా లెప్రసీ, టీబి అధికారిని డాక్టర్ బి.శ్రీవాణి కలిసి ప్రారంభించారు. ఈ కళాజాతర వీధి నాటకాల ద్వారా హెచ్ఐవి ఎలా వ్యాప్తి జరుగుతోంది ఎలా వ్యాప్తి చెందదో హెచ్ఐవి ఎయిడ్స్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో వారితో కలిసి ఎలా జీవించాలి? హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధించి, సుఖ వ్యాధులు, చికిత్స గురించి కండము, ఉపయోగం గురించి హెచ్ఐవి ఎయిడ్స్ ఉన్న యెడల ఏఆర్టి మందులు ఎలా వాడాలో అనే దానిపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కిరణ్, జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో పనిచేస్తున్న ఎన్జీవో సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో ఛలో ఉర్దూ లైబ్రరీ వాక్




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో ఒంగోలులో ఛలో ఉర్దూ లైబ్రరీ కార్యక్రమం నిర్వహించారు. ఎపి సియం చంద్రబాబు, ఎపి మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు ఎపి ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సెక్రటరీ షేక్ మహమ్మద్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉర్దూ లైబ్రరీ సెంటర్లలో ఛలో ఉర్దూ లైబ్రరీ వాక్ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ఒంగోలులో ఛలో ఉర్దూ లైబ్రరీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రకాశంజిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి పార్ధసారధి పాల్గొన్నారు. ఒంగోలు ఉర్దూ లైబ్రేరియన్ పఠాన్ తాహెరున్నీసా కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేశారు. ఒంగోలు ఇస్లాంపేటలో స్థానిక ముస్లిం సంస్థల ప్రతినిధులు, యువకులు చలో ఉర్దూ లైబ్రరీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ విజయవాడ కేంద్రంగా తన కార్యకలాపాలను నిర్వహిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఉర్దూ భాషాభివృద్ధికోసం ఎపి ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ప్రకాశంజిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి పార్ధసారధి తెలిపారు. ఈ ఛలో ఉర్దూ లైబ్రరీ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ సూపరింటెండెంట్ సుధాకర్, సిబ్బంది అంకమ్మరావు, అశోక్, స్థానిక ముస్లిం సంఘాల నేతలు రౌఫ్, ఆవాజ్ కరీం, అన్వర్, అమరుల్లా, అసీమ్, ఇతర ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రైతుల అవసరాలకు అనుగుణంగా,వారి శ్రేయస్సే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. మంగళవారం భట్టిప్రోలు మండల పరిధిలోని భట్టిప్రోలు-1,2 రైతు సేవా కేంద్రంలో కౌలుదారు హక్కు పత్రంపై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి కె.లక్ష్మీ ప్రసన్న అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాయిబాబా మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ కు పచ్చిరొట్ట పైర్లు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం జనుము,జీలుగ,పిల్లి పెసర తదితర విత్తనాలను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారి కారంకి లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ వ్యవసాయ భూమి లేని రైతులు మరియు చిన్న కమతాలు కల్గిన చిన్న,సన్నకారు రైతులు సాగు చేసే భూమికి కౌలు దారు హక్కు పత్రం పొందటం ద్వారా అర్హులవుతారన్నారు. సుఖీభవ పథకం ఒక సంవత్సరానికి రూ 20,000 లు పెట్టుబడి సాయంగా పొందవచ్చని తెలిపారు. అంతేకాకుండా కవులు కార్డు కలిగిన రైతులు ఈ-పంట నందు పంట నమోదు చేయించుకోవటం ద్వారా పంట నష్ట పరిహారం,సబ్సిడీలో విత్తనాలు, ఎరువులు పొందటం లాంటి అనేక ప్రయోజనా లున్నాయని తెలియచేశారు. ప్రస్తుతం అన్నదాత-సుఖీభవ పథకం ద్వారా సొంత పొలం కలిగిన రైతులకు పథకం కింద నమోదయ్యే వెసులుబాటు కల్పించారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్ వో కాళీకృష్ణ,వి.ఎ.ఎ.లు ఏ మైత్రేయి,రత్నరాజు మరియు రైతులు డొక్కు శ్రీనివాసరావు, కొలుసు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర రెడ్ క్రాస్ ఛైర్మన్ రేపల్లె బ్లడ్ బ్యాంక్ సందర్శన



రేపల్లె, మేజర్‌న్యూస్: రాబోయే కాలంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పూర్తి సహకారంతో నాట్కో ఫార్మా విరాళంతో కాంపోనెంట్స్ బ్లడ్ బ్యాంక్ చేయటానికి తమ వంతు సహాయ సహకారాలు అందచేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్స్ యార్లగడ్డ దశరథ రామారావు అన్నారు. మంగళవారం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలోని ఆవరణలో ఉన్న రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ని సందర్శించి పనితీరు పరిశీలించి తగు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా చైర్మన్ యార్లగడ్డ మాట్లాడుతూ రేపల్లె బ్లడ్ బ్యాంక్ పనితీరు బాగుందని ఇంకా బ్లడ్ డొనేషన్లు, ఇష్యులు పెంచుకోవాలని రేపల్లె బ్లడ్ బ్యాంక్ 10 కె వి సోలార్ ప్లాంట్ ని గతంలో అందజేసినట్లు గుర్తు చేశారు. రేపల్లె ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణలు డాక్టర్ వసంతం వీర రాఘవయ్యా మాట్లాడుతూ దాతల సహకారంతో బ్లడ్ బ్యాంకును అందరికి అందుబాటులో ఉంచుతున్నామని చాలామంది యువత రక్త దానం చేయడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనర్ధాలు జరగవని అపోహలను ఎవరు నమ్మవద్దని డాక్టర్ తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఒకరి ప్రాణాన్ని కాపాడవచ్చు అని డాక్టర్ వసంతం సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటీ మెంబర్లు, కరిముల్లా, శ్రీనివాసు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 13వ రోజుకు చేరుకున్న గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆధీనంలో ఏప్రిల్ 28వ తేది నుండి జూన్ 6వ తేది వరకు జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 13వ రోజు కార్యక్రమాలకు 93 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు. వేసవి శిక్షణా శిబిరంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచి, కళల మీద ఆసక్తి కలిగేందుకు ఈ సమ్మర్ క్యాంప్ ఉపయోగపడతాయని తెలియజేశారు. అనంతరం పిల్లలచే చదివిచడం, కథలు చెప్పడం, మోటివేషన్, యాక్టివిటీ, స్పోకెన్ ఇంగ్లీషు, గ్రామర్, డ్యాన్స్, ఆర్ట్, క్రాఫ్ట్, చిత్రలేఖనం, లుసిడా హ్యాండ్ రైటింగ్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, బయపునేని నారాయణ రావు, వి.వెంకయ్య, కె.నాగలక్ష్మి, ఆర్.బిందుమణి, టి.రవీంద్ర, శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

## రాతి ముఖ మండపం నిర్మాణానికి దాతలు విరాళాలు




అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి రాతి ముఖమండపం నిర్మాణానికి మంగళవారం పలువురు దాతలు విరాళాలు అందించారు. నెల్లూరు జిల్లా రామలింగాపురం గ్రామానికి చెందిన పుచ్చలపల్లి పవన్ కుమార్ రెడ్డి దంపతులు, కుమార్తె లు రాతి ముఖ మండపం నిర్మాణానికి 1,11,116 విరాళాన్ని అందించారు. కొరిసపాడు మండలం రావినూతల గ్రామానికి చెందిన దివంగత నల్లూరి బాలకోటయ్య బసవమ్మల జ్ఞాపకార్థం గొట్టిపాటి సురేష్ హేమంతులు 1,00,116 రూపాయలు విరాళం అందించారు. ఆ మేరకు ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు తగు రసీదు, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. అలాగే 14 నుండి 19 వరకు జరుగు మహా కుంభాభిషేకం కార్యక్రమాలకు హాజరు కావలసిందిగా ఆహ్వాన పత్రికను అందించారు.

## పోలేరమ్మ తిరునాళ్ళ 15 న ప్రారంభం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతనందాయపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ తిరునాళ్ళ మహోత్సవం ఈ నెల 15 నుంచి 19 వరకు జరుగుతాయని నిర్వాహకులు అక్కల రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జలబిందెలు, చద్ది నైవేద్యాలు, మల్లెపూల సేవ, అమ్మవారికి పసుపు కుంకుమలు,పురవీధులలో అమ్మవారి ఊరేగింపు,అన్న ప్రసాదం , మొక్కుబడులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుంచాల సూర్యనారాయణరెడ్డి,పేద నాగిరెడ్డి,కావూరి ముసలారెడ్డి, మురలిరెడ్డి, రావి నరసారెడ్డి, కుంచాల అయ్యప్పరెడ్డి,అక్కల గోపిరెడ్డి, సుబ్బారెడ్డి ,సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దయాబాబుకు నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంటు తెలుగు దేశం ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు మృతిచెందారు. అయన పార్థివ దేహాన్నికి కర్లపాలెం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతి రావు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దాల ముసలయ్య, బాపట్ల నియోజకవర్గం ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి ,బేతపూడి గ్రామ పార్టీ సెక్రటరీ రావి రాజగోపాల్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## 60 మందికి ఉచిత శుక్లాల పరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు ఆమెన్ కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో గూడవల్లి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యులు ఉచిత శుక్లాల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్స్ కొల్లూరు సుచిత్ర, దామర్ల సరళ,పవన్ కుమార్ లు పాల్గొని 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.30 మందికి శుక్లాల ఆపరేషన్లు,20 మందికి కళ్ళజోళ్ళ అవసరమన్నారు.శుక్లాలు ఆపరేషన్లు కు అవసరమైన వారిని వాహనంలో తీసుకెళ్లి ఆపరేషన్ అనంతరం ఇంటి వద్దనే వదలి వెల్లుతారని తెలిపారు.

## తహశీల్దారుగా వాసు బాధ్యతలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్ల నూతన తాసిల్దారిగా ఒంగోలులో ఉన్న వాసును సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న తాసిల్దార్ సువర్చన పదవీ విరమణ పొందడంతో ఖాళీ ఏర్పడగా నూతన తాసిల్దారుగా వాసు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉన్నందున ఎలాంటి అవకతవకులకు పాలుపడకుండా పనిచేస్తానని ఆయన అన్నారు. పార్టీ అతీతంగా న్యాయబద్ధంగా పనిచేస్తానే తెలిపారు.

# సమర్థవంతంగా కిషోరి వికాసం అమలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్, సీడీపీవో పి.ఆర్.ఇవాంజెలిన్ కిషోరి వికాసం కార్యక్రమాన్ని సమర్థ వంతంగా చేయాలని పేర్కొన్నారు. మద్దిపాడు ప్రాజెక్టు, సీడీపీవో పి.ఆర్.ఇవాం జెలిన్ ఆధ్వర్యంలో చీమకుర్తి మండలంలో మహిళా శిశు సంక్షేమ శాఖ రూపొందించిన కిషోర్ వికాసం వేసవిశిక్షణ కార్యక్రమాల ప్రణాళికను అంగన్వాడి కార్యకర్తలు పక్కాగా అమలు చేయాలన్నారు ఈనెల 2 నుంచి జూన్ 10 వా తేదీ వరకు అన్ని కేంద్రాల్లో ప్రణాళికలో సూచించిన కార్యక్రమాలను తప్పకుండా పాటించాలని సూచించారు బాలల హక్కులు రక్షణ ఫోక్స్ చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆడపిల్లల పట్ల లింగ వివక్ష అసమానతలు ఉన్నత విద్య నైపుణ్యాలు కెరీర్ మార్గదర్శకత్వం సైబర్ నేరాలు ఆర్థిక అంశాల నిర్వహణ పొదుపు సాధికారత శారీరక వ్యాయామం క్రీడలు ఆటలు ప్రాముఖ్యత బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ట భావాలు నివారణ పై మహిళా సంరక్షణ కార్యదర్శిలు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఆశావర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలన్నారు ప్రతి మంగళవారం శుక్రవారం జూన్ 10వ తేదీ వరకు అన్ని సచివాలయాల్లో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడునని తెలియజేశారు. మంగళవారం చీమకుర్తి సెక్టార్‌లోని రామచంద్రపురం, సచివాలయం పిడతలపూడి గ్రామంలో, కొత్త కుమ్మరిపాలెం, బంగారమ్మ తోపు, క్రిస్టియన్‌పాలెం, రాం నగర్, గాంధీనగర్, గోనుగుంట కె.వి.పాలెం, రచ్చమిట్ట, రెడ్డి బజారు విద్యా నగర్ సచివాలయాల్లో కిషోరీ వికాసం ప్రోగ్రాం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.ప్రమీల, ఆర్సీ పురం పంచాయతీ సెక్రెటరీ, అంగనవాడి కార్యకర్తలు ఎఎన్ఎం ఆశా కార్యకర్తలు మరియు తల్లులు మహిళా సంరక్షణ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు, రామతీర్థం మరియు బండ్లమూడి లని సెక్టార్ల లోని సచివాలయాల్లో కూడా కిషోరి వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ జరిగింది బండ్లమూడి సెక్టర్ సూపర్వైజర్ ఆర్ పిచ్చమ్మ పాల్గొన్నారు.



## బాలల హక్కులు, చట్టాలపై అవగాహన

కనిగిరి, మేజర్‌న్యూస్: కిశోర వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని బోయపాలెం ప్రభుత్వ ఉర్దూ పాఠశాల నందు కిశోర బాలికలకు బాలల హక్కులు, పోక్సో చట్టంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఐసిడిసి సూపర్‌వైజర్ సుమతి మాట్లాడుతూ బాలల హక్కులు, వాటిని రక్షించే చట్టాల గురించి బాలలు అవగాహన కలిగి ఉండడం చాలా అవసరమని అన్నారు. పోక్సో చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని, 18ఏళ్లలోపు వయసు గల పిల్లల పై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడు తుందని బాలికలకు ఇది రక్షణ చట్టమని పోక్సోచట్టంపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం గౌసబి, మహిళా పోలీస్ పి.మల్లేశ్వరి, బంగారు బాల్యం కమిటి సభ్యులు గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ రమేష్‌బాబు, అంగన్వాడీ టీచర్స్ పి.అనురాధ, షేక్ రిజ్వానా, ఆశా కార్యకర్తలు ద్వారకా కుమారి, షేక్ రిహనబేగం పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓగా వాణి బాధ్యతలు స్వీకరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా కె.వాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల జిల్లా కొల్లూరు



మండల పరిషత్ కార్యాలయంలో ఏఓగా పనిచేస్తూ పదోన్నతిపై ఎంపిడిఓగా బదిలీ చేస్తూ సోమవారం అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా మంగళవారం ఎంపి డిఓగా భాధ్యతలు చేపట్టిన వాణిని మండలంలోని పలువురు అధికారులు సిబ్బంది కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపిడిఓగా భాధ్యతలు చేపట్టిన వాణి మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎంపిడిఓ వాణి అన్నారు.

## టిడిపి శిక్షణ తరగతుల్లో తోట చిన్నా




సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మంగళగిరి తెలుగు దేశంపార్టీ రాష్ట్రకార్యాల యంలో జరిగిన శిక్షణా తరగతుల్లో మంగళవారం సి.ఎస్.పురం పట్టణ అధ్యక్షుడు తోట వెంకటరావు (చిన్నా) పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన శిక్షణా తరగతుల్లో ఆముదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవి కుమార్ టిడిపి నాయకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ముందుగా శిక్షణా తరగతులకు హాజరైన కూన రవి కుమార్‌ను తోటచిన్న మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తోట చిన్నా మాట్లాడుతూ టిడిపి శిక్షణా తరగతులతో క్షేత్రస్థాయిలో టిడిపి అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన కార్యక్రమాలు ఇతర విషయాలపై అవగాహన కల్పించినట్లు శిక్షణా తరగతుల్లో అంశాలను గ్రామస్థాయిలో పార్టీ అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతున్నట్లు అన్నారు.

## పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలి




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సిహెచ్ ప్రవీణ్‌కుమార్ డాక్టర్ బి.మధుశంకర్ ఆధ్వర్యంలో ఆశ డే మంగళవారం జరిగింది. ఆశాలు ఏఎన్ఎంలు హెల్త్ సూపర్వైజర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా పిల్లలకు అభివృద్ధి చెందే క్రమంలో టీకాలు చాలా ముఖ్యపాత్ర వహిస్తాయని చెప్పి తెలిపారు. ఐదు సంవత్సరాలకు వేసే డీపీటీ, పది సంవత్సరాలకు వేసే డీటీ, 16 సంవత్సరాలకు వేసేడీటీ తప్పనిసరిగా వేయించాలని కోరారు. అదే విధంగా పిల్లలకు 45 రోజులకు అదేవిధంగా 9 నెలలకు సంవత్సరం వరకు వేసే టీ కాలనీ ప్రాముఖ్యతను ప్రతి తల్లిదండ్రులకు కూడా వివరించాలని ఆశా కార్యకర్తలను, అంగన్వాడీ కార్యకర్తలని ఆరోగ్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ డి.వెంకట్రావు హెల్త్ ఎడ్యుకేటర్ కెఏ రాజు, హెల్త్ సూపర్వైజర్స్ సిహెచ్ నాగేశ్వరరావు, ఏ.అంజమ్మ, ఆశలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## చెరుకూరి శ్రీను మృతికి ఏఐటీయూసీ నివాళి




దర్శి, మేజర్‌న్యూస్: ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్లో కాంట్రాక్ట్ ఉద్యోగ పనిచేస్తూ ఏఐటీయూసీ కార్మిక సంఘంలో కీలకంగా పనిచేస్తున్న చెరుకూరి శ్రీను మృతి చెందారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్‌బాబు మాట్లాడుతూ చెరుకూరి శ్రీను ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ ఏఐటీయుసీలో అంకితభావంతో కార్మికుల పట్ల వారి సమస్యల పట్ల మాట్లాడే వారిని ఆయన తెలిపారు. చెరుకూరి శ్రీను మృతి ఏఐటీయూసీకి లోటని ఆయన అన్నారు. చేరుకూరి శ్రీను మృతదేహంపై ఏఐటీయూసీ జెండాను ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.హనుమంతరావు, ఆర్డబ్ల్యూఎస్ జిల్లా కార్య దర్శి సింగరకొండ శ్రీను ఏఐటీయూసీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, బికేయంయు నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ నాయకులు విజయ్, ఆరునూరి బాబు,ఖాసీం కార్మికులు పాల్గొన్నారు.



## పరమ పవిత్ర త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" గిద్దలూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం లోని యడవల్లి, అలసందలపల్లె గ్రామాల్లోలి త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. గ్రామస్తులకు గురువు రచించిన 101 త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలు గురించి వివరించి వారి జీవితంలో జ్ఞాన మార్గంను అనుసరించ వలసిందిగా కోరారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక గిద్దలూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు శివకుమార్, లీలనారాయణ, భాగ్యం, సుభాషిణిలు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఇటీవల కాలంలో రైల్వే స్టేషన్ రోడ్డులో పఠాన్ ఆదాం ఖాన్ మాతృమూర్తి కీ.శే.సాహేద్ బి, 9వ వార్డులో కీ.శే.టీచర్ షేక్ మహబూబ్ బాషాలు స్వర్గస్తులయ్యారు. గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం వారి నివాసాలకు వెళ్లి, ఇరువురి కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారితో పాటు పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.

## మండల ఎంఈవోకు మాతృవియోగం – నివాళులర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని అంకాలమ్మ వీధిలో గిద్దలూరు మండల ఎంఈవో పోలా నాగభూషణ్‌రెడ్డి మాతృమూర్తి నారాయణమ్మ స్వర్గస్థులయ్యారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారితో పట్టణ నాయకులు నివాళులర్పించారు.

## మాజీ సర్పంచ్ చాగం రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కందుల



పొదిలి, మేజర్ న్యూస్: టిడిపి సీనియర్ నాయకులు, జువ్వలేరు మాజీ సర్పంచ్ చాగంరెడ్డి చిన్న రామయ్య సోమవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మంగళవారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. చిన్నరామయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్ మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా కుద్దూస్ మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి మండల టిడిపి యువ నాయకులు దోర్నాల అంజిరెడ్డి నాగేశ్వరరావు,ప్రముఖ విద్యుత్ కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు, అన్నవరం సర్పంచ్ పులి వెంకటేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే దామచర్లను కలసిన తాలూకా నూతన సిఐ విజయ్‌కృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు తాలూకా నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన టి. విజయ్ కృష్ణ మంగళవారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌ను ఒంగోలులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకేను అందజేశారు. ఇరువురు పలు విషయాలు మాట్లాడుకున్నారు.

## ప్రమాదకర పరిశ్రమల్లో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి

### - జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రమాదకర పరిశ్రమల్లో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఒంగోలు జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. భద్రతా చర్యలకు సంబంధించి చేపడుతున్న ఏక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. మంగళవారం కల్లెక్టరేట్ సమావేశంలో జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో నాలుగు హజార్డస్ ఫ్యాక్టరీలు ఉన్నాయని నెల్లూరు డిప్యూటీ చీఫ్ ఇనస్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ తెలిపారు. ఈ సమావేశంలో ఫైర్,పొల్యూషన్,డి.ఎం. హెచ్.ఓ,డి.టి.ఓ, అగ్రికల్చర్, ఎ.పి.పి.సి.బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### నిర్ణీత గడువులో సమస్యలను పరిష్కరించాలి

### 'మీకోసం'లో జేసి గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'ప్రజాసమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, అధికారులను ఆదేశించారు. మంగళవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పార్ధసారధి, వరకుమార్, కుమార్‌లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేకశ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారంచూపాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని జిల్లా జాయింట్ తెలిపారు. రీ ఒపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను ఏ నిబంధన ప్రకారం తొలగించారు



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: ప్రస్తుతం జరుగుతున్న రేషనలైజేషన్లో భాగంగా ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను ఏ నిబంధనల ప్రకారం తొలగించారని ఉర్దూ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు పి.వాహిద్ ఖాన్ మీడియా సమావేశంలో మరియు గ్రీవెన్స్‌లో సబ్ కలెక్టర్‌కి ప్రశ్నించారు. ప్రకాశం జిల్లాలో 42 ఉపాధ్యాయ పోస్టులను సర్ ప్లస్‌గా చూపించి రేషనల్ రేషన్ ద్వారా తొలగించారు. దీనికి సంబంధించిన నియమ నిబంధనలను వివరణాత్మకంగా, లిఖితపూర్వకంగా ఇవ్వవలసిందిగా అధికారులను కోరారు. అదేవిధంగా దశాబ్దాల నుండి కొనసాగుతున్న ఉర్దూ సెక్షన్ పోస్టులను ఎలా తొలగించారు. ముస్లిం మైనారిటీ విద్యార్థులు ఉర్దూ నేర్చుకోవలసిన అవసరం లేదా. మైనర్ మీడియా పోస్టులను తొలగించడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధం. ఎంఈఓలు నిబంధనలను తుంగలో తొక్కి ఈ ఉర్దూ పోస్టులను తొలగించారు. అక్కడ చదివే ఉర్దూ విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరం. తర్లుపాడు మండలంలోని ఉర్దూ పాఠశాలల్లో ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను తొలగించి అక్కడ తెలుగు ఉపాధ్యాయులను నియమించారు. మన రాష్ట్రంలో ఉర్దూ రెండవ అధికార భాషగా ఉంది. ఉర్దూ భాష నేర్చుకోవడం మైనారిటీలు మరియు ఇతర ఉర్దూ భాషాభిమానుల వాళ్ళ హక్కు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాళ్ళు నిబంధనలకు విరుద్ధంగా చేసిన ఈ ప్రక్రియను సవరించి ఉర్దూ పోస్టుల యధాతధంగా కొనసాగించాలని పత్రికా ముఖంగా కోరుతున్నాము. లేకపోతే విద్యాశాఖ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఈరోజు జరిగిన గ్రీవెన్స్‌లో మార్కాపురం సబ్ కలెక్టర్‌కి ఈ ఉర్దూ స్కూళ్ళ పోస్టుల విషయమై అర్జీ సమర్పించారు. దీనిపై సబ్‌కలెక్టర్ స్పందిస్తూ త్వరలో ఎంఈఓలతో సమావేశం ఏర్పాటుచేస్తామని వీలైనంత త్వరగా ఈఉర్దూ స్కూల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు పి వహీద్‌ఖాన్, ఖలీలుల్లా ఖాన్, ఐడియల్ యూత్ మూమెంట్ (ఐవైఎం) రాష్ట్ర కార్యదర్శి షేక్ ఇస్మాయిల్, మార్కాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు డాక్టర్ షేక్ మౌలాలి, సిపిఎం ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ ఇతర ఉర్దూ భాషాభిమానులు పాల్గొన్నారు.

## సమ్మర్ కోచింగ్ క్యాంపు మెటీరియల్ పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: సమ్మర్ కోచింగ్ క్యాంపు మెటీరియల్‌ను జిల్లా సంయుక్తకలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ పంపిణీ చేశారు. మే 1 నుండి 31 2025 వరకు సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహించుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ వారు ప్రకాశం జిల్లాకు అర్బన్, రూరల్, జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు 50 సమ్మర్ కోచింగ్ క్యాంపులు ఇవ్వటం జరిగింది. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపులకు సంబంధించిన క్రీడాకారుల డేటా, స్పోర్ట్స్ మెటీరియల్స్ డేటాను క్రీడ యాప్ ద్వారా ఆన్లైన్ చేయడం జరుగుతుంది. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నా ఒంగోలు బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ, ఓరియెంటెడ్ పాఠశాల పిడి., ఎస్. సురేష్, యర్రగొండపాలెం అథ్లెటిక్స్ కోచ్ రాజు నాయక్, కనిగిరి బాల్ బ్యాట్మింటన్ పిఇటి బసవయ్య, మార్కాపురం బాక్సింగ్ సీనియర్ ప్లేయర్ రామకృష్ణ, సిలంబం సీనియర్ ప్లేయర్ శ్రీనివాసులు, ఫుట్బాల్ సీనియర్ ప్లేయర్ యు.రామకృష్ణ, జమ్ములపాలెం వెయిట్రిఫ్టింగ్ సీనియర్ ప్లేయర్ అభిషేక్, వాలీబాల్ పి.డి అశోక్, ఒంగోల్ వెయిట్ లిఫ్టింగ్ పి.ఇ.టి హెప్సిబా వీరందరికి జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, బంగి చిన్న ఓబులేసు చేతులమీదుగా సమ్మర్ కోచింగ్ క్యాంపు మెటీరియల్ అందజేశారు. సమ్మర్ కోచింగ్ క్యాంపులకు కుడా వెంటనే మెటీరియల్ అందజేయడం జరుగుతుందని ప్రకాశం జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జి. రాజరాజేశ్వరి తెలియజేశారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రేణిమడుగు గ్రామంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు కన్నుల పండుగగా నిర్వహించిన తంతును తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్మ బాలకృష్ణ, గద్దె గంగయ్య చౌదరి, కమ్మ శ్రీను, మోహన్, వెంకటేశ్వర్లు గ్రామస్తుల పాల్గొన్నారు.

## పంగులూరులో అలరించిన భరతనాట్యం



పంగులూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రం పంగులూరులోని శ్రీ పార్వతీ సమేత భీమలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నాల్గవ రోజు మంగళవారం దేవాలయ ప్రాంగణం వద్ద వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ సాయినాట్య కళాభారతి ఎస్ సరస్వతి శిష్య బృందం ఒంగోలు వారిచే నిర్వహించిన కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన అందర్నీ అల్లరించింది. పలువురు చిన్నారులు పాటలకు కూచిపూడి నృత్యం అందరిని ఆకట్టుకున్నాయి. అధిక సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమానికి విచ్చేసి నృత్యాలను తిలకించారు.

## స్వచ్ఛభారత్ స్ఫూర్తితో పొగాకు బోర్డులో పరిసరాల పరిశుభ్రత ప్రత్యేక కార్యక్రమం



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక పొగాకుబోర్డులో మంగళవారం స్వచ్ఛభారత్ స్ఫూర్తితో పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి గిరి రాజకుమార్, అకౌంటింగ్ మేనేజర్ రోహిత్ రాజాలు మాట్లాడుతూ పొగాకు బోర్డును పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పొగాకు బోర్డు, పరిసరాలను సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు.

## నేడే గోకుల గోపాలకృష్ణుని సోమేపల్లిలో పదవ వార్షికోత్సవం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్. శ్రీ రుక్మిణి సమేత గోకులగోపాలకృష్ణ స్వామివార్ల పదవ వార్షికోత్సవం సందర్భంలో త్రిపురాంతకం మండలంలోని సోమేపల్లి గ్రామంలో యాదవ సామాజికవర్గం వారు సాంప్రదాయ పరంగా వైభవపేతంగా ఈ వార్షికోత్సవాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం నుండి గణపతి పూజతో ప్రారంభమై శ్రీ రుక్మిణి సమేత గోపాలకృష్ణస్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం వారు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి యాదవ్ సామాజిక వర్గానికి చెందిన వారు, గ్రామ ప్రజలు మహిళా భక్తులు పలు గ్రామాల నుంచి వచ్చి స్వామివారికి కర్పూర నీరాజనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకుని వెళతారని దేవస్థానం వారు తెలిపారు.

# కలెక్టర్ చొరవతో వెలుగులోకి మోటుపల్లి ప్రాచీన ప్రాశస్త్యం



సూర్యా ప్రతినిధి బాపట్ల: మోటుపల్లి ప్రాచీన ప్రాశస్త్యాన్ని వెలుగులోకి తెస్తూ పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మోటుపల్లి గ్రామం, మ్యూజియం నిర్మాణం, వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. కాకతీయులనాటి అభయ శాసనాలను తెలుగులో అనువదిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఇప్పటికే పురావస్తు శాఖ పరిశోధకులు, శాసనాల పరిశోధకుల ద్వారా ఆ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. మూడు శాసనాలలోని తాత్పర్యం ప్రజలందరికీ అర్థమయ్యేలా సాధారణ తెలుగు భాషలోకి అనువదిస్తూ రాళ్లపై చెక్కిస్తున్నామన్నారు. ప్రాచీన వైభవం తెచ్చేలా ఆలయం అభివృద్ధి చేస్తామన్నారు. కోదండరామ దేవాలయానికి సమీపంలోని 5.8 ఎకరాల భూమిని ఆలయానికి కేటాయిస్తూ ఆన్లైన్లో అప్లోడ్ చేయడం అయిందని అన్నారు. 100 ఎకరాల సొన భూమి విషయమై శాసనసభ్యులతో మాట్లాడి ఆ భూమిని ఏపీటీడీసీకి కేటాయించి, అందులో బయోడైవర్సిటీని అభివృద్ధి పరచాలని, అందులో ఎటువంటి కట్టడాలు కట్టకూడదని షరతులు విధిస్తామని తెలిపారు. కాకతీయులు, చోళ రాజుల నాటి శాసనాలు, పంచలోహాలను చిన్నగంజాంలోనే భద్రపరచడానికి మ్యూజియం నిర్మించాల్సి ఉందని మ్యూజియం నిర్మాణంపై పురావస్తు శాఖకు సమగ్ర నివేదికతతో పాటు లేఖ పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతానికి చెందిన ప్రాచీన సంపద ప్రస్తుతం హైదరాబాద్ మ్యూజియం, చెన్నై మ్యూజియం, విజయవాడ మ్యూజియంలో ఉందన్నారు. వాటిని తెప్పించడానికి దస్త్రాలను సిద్ధం చేయాలన్నారు. ఎంతో ప్రాచుర్యం పొందిన విలువైన విగ్రహాలు పొరుగు రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాస్థాయి కమిటీలో చర్చించిన అంశాలలో పురోగతి కనిపించేలా అధికారులు వేగంగా పనులు ప్రారంభించాలని ఆదేశించారు. చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సూర్యప్రకాశరావు, చిన్నగంజాం తహసిల్దార్ ప్రభాకర్ రావు, మోటుపల్లి అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దయా బాబు అంతిమయాత్రలో తెదేపా నాయకులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయా బాబు పార్థివదేహానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించి అనంతరం దయా బాబు అంతిమయాత్రలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బియ్యం సూర్యగ్రహ యోజన పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలి: కలెక్టర్

సూర్యా ప్రతినిధి బాపట్ల: ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన్ పథకం పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో విద్యుత్, డి.ఆర్.డి.ఎ, సోలార్ కంపెనీ డీలర్లుతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన్ పథకం క్రింద ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన్ పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే బ్యాంక్ రుణాలను మంజూరు చేయాలని చెప్పారు. సోలార్ కంపెనీలు వారికి కేటాయించిన ప్రాంతాల్లో మాత్రమే పనులు చేపట్టాలని చెప్పారు. డిస్కమ్ అధికారులు సోలార్ కంపెనీ ప్రతి నిధులను ఇబ్బంది పెట్టవద్దని చెప్పారు. సోలార్ డీలర్ల ను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ట్రాన్స్ కో ఎస్.ఇ శ్రీనివాసరావు, సోలార్ కంపెనీ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీరజవాన్ నాయక్‌కు ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎలక్ట్రానిక్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మురళి నాయక్‌కి ఘనంగా నివాళులు అర్పించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పట్టణ కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, అసోసియేషన్ ప్రెసిడెంట్ నరసింహరాజు, ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి, పివి శేషయ్య, సహాయ కార్యదర్శి జై రాజు, ఉన్నం హరిబాబు, బోడపాటి శ్రీనివాసరావు, మోడ్రన్ వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ రాజు, సెక్రటరీ సుబ్బారావు, ట్రెజరీ అనిల్ బాబు, సీనియర్ టెక్నీషియన్ బిపిఎల్ బాషా పాల్గొన్నారు.

# డిపిటిఓ కార్యాలయం ముట్టడి




బాపట్ల, మేజర్‌న్యూస్: నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆరవ దశలో భాగంగా ఏ పి పి టి డి జిల్లా కార్యాలయమైన డి పి టి ఓ కార్యాలయం మంగళవారం ముట్టడి, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల కొత్త బస్టాండ్ ఆవరణలో జిల్లా వ్యాప్తంగా అద్దంకి, చీరాల, బాపట్ల, రేపల్లె డిపో నుండి పెద్ద ఎత్తున నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆర్టీసీ ఉద్యోగులు ధర్నాలో పాల్గొని వారి డిమాండ్స్ ను స్లొగన్స్ ద్వారా తెలియపరిచారు. 01-01-2019 ఉద్యోగ భద్రత సర్కులర్ ను వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అమలు పరచాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల అక్రమ సస్పెన్షన్ల రద్దుచేసి, తిరిగి ఉద్యోగం ఇవ్వాలి. గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలి. పి హెచ్ ఎస్ స్థానంలో ఆర్టీసీ వారి పాత వైద్య విధానాన్ని అమలు పరచాలి. మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవులు ఇవ్వాలి, గ్యారేజీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి. ఎలక్ట్రిక ల్ బస్సులను ఆర్టీసీ గాని ప్రభుత్వం గాని కొని ఆర్టీసీ ఉద్యోగులచే మాత్రమే వినియోగించేటట్లు చూడాలి. నైట్ అవుట్ ఎలివేన్సులు రూ. 150 నుంచి రూ.450లు సర్కులర్ లో ఉన్నట్లు పెంచాలి. సిక్కు లీవులకు పూర్తి జీతం చెల్లిం చాలి. రాష్ట్ర కమిటీ ఎండికి ఇచ్చిన మెమొరం డంలోని అంశాలన్నీ పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వైఎస్ ప్రసాద్, జిల్లా అధ్యక్షులు అన్నం రామ్మోహ న్రావు, జిల్లా కార్యదర్శి తులసి శ్రీనివాస రావు, జిల్లా కమిటీ సభ్యులు పెంచల య్య, గాంధీ ఆశాబాబు, జిల్లాలోని నాలుగు డిపోల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## భూసారంతో పాడిపంటలు సమృద్ధి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రైతులు భూసారంను పెంపొందించుకొంటే తద్వారా పాడి పంటలు సమృద్ధిగా ఉంటాయని ఆచార్య ఎన్ జి రంగా యూనివర్సిటీ విస్తరణ డైరెక్టర్ పి.శిమన్నారాయన అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో బాపట్ల ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శిమన్నారాయన మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు పోలములో చల్లి పైరు పెరిగిన తరువాత భూమిలో కలియదున్నితే భూసారం పెరుగుతుందన్నారు. పచ్చిమిర్చి లో మంచి విత్తనం ఎంపిక చేసికోవాలన్నారు. ఒక్కసారి వైరస్ వస్తే తగ్గదన్నారు. వేప పిండి,వేప కాషాయం తో సేంద్రియ వ్యవసాయం చేస్తే ఆరోగ్యకరమైన ఉత్పత్తులను సాదించవచ్చన్నారు. ప్రస్తుతం యువత వ్యవసాయంలో రావాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించుకొని మంచి పంటలను పండించవచ్చన్నారు. రైతులకు వ్యవసాయం గురించి క్విజ్ పోటీలు నిర్వహించి ప్రధమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ వీరన్న గౌడ్,ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బాల మురళీధర నాయక్,ఎన్ కామాక్షి, ఏ డి ఏ లు లక్ష్మి,ప్రవీణ,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జనార్ధన్, యమిని,వ్యవసాయాధికారి సుమంత్ కుమార్ , స్థానిక పెద్దలు మాడా శ్రీనివాసరావు, మునిపల్లె చిన్న,గరిగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల దాణా ప్రతి పాడి రైతుకు ధీమా



రేపల్లె, మేజర్‌న్యూస్: పాడిపశువులకు దాణా ప్రతి పాడి రైతుకు ధీమా అని తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బెల్లంకొండ. నాంచారయ్య ఆధ్వర్యంలో అర్హులైన పాడి రైతులకు దాణా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 50% రాయితీ తో పశు దాణాని అందిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎంతగానో వ్యవసాయానికి కావలసిన వనరులను సమకూరుస్తుందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బెల్లంకొండ. నాంచారయ్య మాట్లాడుతూ రేపల్లె టౌన్ రూరల్ మండలం లో పాడి రైతులకు రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశాలు మేరకు 21 టన్నుల పశు దాణా ని పంపిణీ చెయ్యటం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం పాడి రైతులు ఆదుకోవడానికి పశు సంవర్ధక శాఖ వారి ద్వారా పశు దాణా (50%సబ్సిడీ) మినీ గోకులములు (పశువులకు షెడ్‌లు 90%సబ్సిడీ) తో అంది చటం జరుగుతుందని ఈ అవకాశాన్ని నియోజకవర్గంలో వున్నా ప్రతి పాడి రైతు ఉపయోగించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమం లో కృష్ణ పశ్చిమ డెల్టాల నీటి సంఘం చైర్మన్ పంతాన్ని మురళీధర రావు,తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, జనసేన నాయకులు మత్తి భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గోగినేని రామారావు, గుర్రం మురహరి రావు, రేపల్లె మండల పశువైద్యాధికారి డాక్టర్. ప్రవీణ్ కుమార్, బొబ్బర్లంక పశు వైద్యాధికారి డాక్టర్. పి. మీనాక్షి దేవి, కూచినపూడి పశువైద్యాధికారి డాక్టర్ హేమ ప్రియా, గుత్తవారిపాలెం పశు వైద్యాధికారి డాక్టర్. రోషన్ బేగ్, పాడి రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవలో రైతులు పేర్ల నమోదు



వేటపాలెం, మేజర్‌న్యూస్: కొత్తపేట రైతు సేవ కేంద్రం నందు రైతులతో మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో భాగంగా మూడు ప్రధాన విషయములు గురించి చర్చించడం జరిగినది. మొదటిగా మట్టి నమూనా సేకరణ జరుగుతుందని రైతులందరూ మట్టి నమూనాలు తీసుకొని పరీక్ష చేయించుకోవాలని చర్చించడం జరిగినది. రెండో విషయం అన్నదాత సుఖీభవకి సంబంధించి డేటా ఎంట్రీ జరుగుతున్నది కావున రైతు సోదరులందరూ తప్పకుండా ఇందులో నమోదు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా పిఎం కిసాన్ పథకం ఫార్మర్ ఎన్రోల్మెంట్‌పై ప్రత్యేకంగా అవగాహన ఇచ్చారు. చివరిగా వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ అనుబంధంతో పంట సాగు హక్కు ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారని కౌలు రైతులందరూ ఈ పంట సాగు హక్కు ధ్రువీకరణ పత్రం కచ్చితంగా తీసుకోవాలని తద్వారా వారికి పంట వేసినప్పుడు, అమ్ముకునేటప్పుడు ఈ పంట సాగు హక్కు ధ్రువీకరణ పత్రం ఉండాలని సూచించారు. అంతేకాకుండా పీఎండిఎస్ కిట్స్ అందుబాటులో ఉన్నాయని, పచ్చ రొట్టె విత్తనాలు కూడా కావాల్సిన రైతులు వారి రైతు సేవ కేంద్రాలలో తీసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గోపికృష్ణ, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు శివ నాగ బాబు, గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## హెూరా హెూరీగా క్రికెట్ పోటీలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో క్రికెట్ పోటీలు హెూరాహెూరీగా కొనసాగుతున్నాయి. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల టిడిపి నాయకులు బేతపూడి రామారావు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీలు గత ఐదు రోజుల నుండి హెూరా హెూరీగా కొనసాగుతున్నాయి. గంగనపల్లెం, రాజానగరం జట్ల మధ్య పోటీ జరగగా రాజానగరం 1 రన్ తేడాతో విజయం సాధించారు. 2వ మ్యాచ్ మెగా ప్రిన్స్, అద్దంకి మధ్య జరగగా అద్దంకి జట్టు గెలుపొందింది. తుమ్మెదల పాడు, మారెళ్ల జట్ల మధ్య జరగగా మారెళ్ల జట్టు జయ కేతనం ఎగారావేసింది. క్రీడాకారులకు ప్రేక్షకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు సౌకర్యాలను రామారావు ఏర్పాటు చేశారు.

సూర్య www.suryaa.com



## అక్రమంగా నిల్వ ఉంచిన ద్రావకం సీజ్





ఒంగోలు, మేజర్‌న్యూస్: విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ ఎస్పీ కొల్లి శ్రీనివాసరావుకి సెంట్రల్ గవర్నమెంట్ వారు నిషేదించిన ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ల చట్టవిరుద్ధంగా అమ్మకం గురించి విశ్వసనీయ సమాచారం మేరకు ఒంగోలు పట్టణంలోని గోపాలనగర్ నందు గల రావులకొల్లు శేషమ్మ ఇంటి వద్ద ఆక్సిటోసిన్ ద్రావణం కలిగిన 700 సీల్డ్ ప్లాస్టిక్ బాటిళ్లను(పశువులకు ఉపయోగించుటకు) అక్రమంగా నిల్వ ఉంచబడి ఉండగా డ్రగ్ ఇన్స్పెక్టర్ వాటిని సీజ్ చేశారు. ఎనాలిసిస్ నిమిత్తం శాంపిల్స్ తీసి ల్యాబ్‌కు పంపి రిపోర్ట్ వచ్చిన ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగునని తెలిపినారు. విజిలెన్స్ సిఐ రాఘవరావు, ఎస్సై నాగేశ్వరావు, సంధ్య, డ్రగ్ ఇన్స్పెక్టర్, సురేంద్ర ప్రసాద్, వెటర్నరీ ఎడి, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుసదస్సు నిర్వహించిన వ్యవసాయ విద్యార్థులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో భాగంగా గ్రామీణ వ్యవసాయపని అనుభవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాపట్ల జిల్లాలోని నల్లమోతువారిపాలెం గ్రామంలో రైతుసదస్సు నిర్వహించారు. నాలుగు నెలలపాటు జరిగిన శిక్షణ కార్యక్రమం సందర్భంగా నల్లమోతువారిపాలెం రైతుసేవా కేంద్రంలో వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ విస్తరణ డాక్టర్ శివనారాయణ మాట్లాడుతూ విత్తనోత్పత్తి,పంటలు సాగుచేసే విధానం,పంటలకు తెగుళ్లు, సస్యరక్షణ చర్యలు, పంటల దిగుబడి సాధన తదితర విషయాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు తమశిక్షణ కాలంలో నేర్చుకున్న మెలుకువలతో అవగాహన కలిగి వ్యవసాయ రంగంలో రైతులు రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారులు, కెబిఆర్ వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, విద్యార్థిని విద్యార్థులు, రైతులు, స్థానికులుపాల్గొన్నారు.

## నెలాఖరుకు 'అన్నదాత సుఖీభవ'



అద్దంకి మేజర్‌న్యూస్: ఈ నెలాఖరు నాటికి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలకు నగదు జమ చేయడం ఉందని ఈ నేపథ్యంలో రైతులు తమ తమ పేర్లను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండల పరిషత్ సాధారణ సమావేశం సోమవారం జరిగింది. ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఒకే కుటుంబలో ఉన్నప్పటికీ అర్హులైతే అన్నదాత సుఖీభవ అందిస్తామన్నారు. పశువైద్యాధికారి అశోక్ మాట్లాడుతూ మనుషుల కంటే పశువులకు పాముకాటు జరగకుండా చూసుకోవాలన్నారు. గత ఏడాది 26 పశువులు పాముకాటుకు గురయ్యాయన్నారు. పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాజిక బాద్యతగా కొన్ని సామాజిక భవనాలు, పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భోజనశాల నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాగులపాడు, మోదేపల్లి కుంకుబాడుల్లో సామాజిక భవనాలు, నాగులపాడులో మూడు పనులకు సంబందించి రూ.15 లక్షలు, జార్లపాలెంలో ఐదు పనులకు 30 లక్షలు మంజూరు అయ్యాయని ఆయన వెల్లడించారు. సాధారణ సమావేశానికి విద్యుత్తు రభ శాఖ అధికారులు గైర్హాజరు కావటం పట్ల ఎంపిడివో బి.సింగయ్య అసహనం వ్యక్తం చేశారు.

# జిల్లా విద్యుత్తు కమిటీ అధ్యక్షుడిగా ఎంపి తెన్నేటి

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లాలో జిల్లా విద్యుత్ కమిటీ ఏర్పాటు చేశారు. లోక్ సభ ప్యానల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు, కార్యదర్శిగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ప్రకాశం జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, గుంటూరు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిష్టిన, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ %ఽ% రిజిస్ట్రేషన్ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు, వేమూరు శాసనసభ్యుడు నక్క ఆనంద్ బాబు, పర్చూరు శాసనసభ్యుడు ఏలూరు సాంబశివరావు, చీరాల శాసనసభ్యుడు ఎం ఎం కొండయ్య, నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్



ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడ్ జిల్లా అధికారి సభ్యులుగా వ్యవహరిస్తారు. బాపట్ల జిల్లా ఏపీ సిపిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, గుంటూరు జిల్లా ఏపీసీపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కన్వీనర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ కమిటీ అధ్యక్షుడు లోక్సభ ప్యానల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కమిటీ జిల్లాలోని విద్యుత్ రంగం పర్యవేక్షణ, సమన్వయం కోసం పనిచేస్తుందని, జిల్లాలోని విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, వినియోగం, ఇతర సంబంధిత విషయాలను పర్యవేక్షిస్తుంది. విద్యుత్ రంగ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటుంది. విద్యుత్ అవస్థాపన అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటుంది.జిల్లా ప్రజల అభిప్రాయాలు, అవసరాలను పరిగణనలోకి తీసుకుంటుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ పథకాల అమలును పర్యవేక్షించడం వంటివి నిర్వహిస్తుందని తెలిపారు.

## బెస్ట్ ఫిజికల్ అవార్డు అందుకున్న అన్నం శ్రీనివాసరావు




వేటపాలెం, మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాల ఫిజికల్ డైరెక్టర్ అన్నం శ్రీనివాసరావుకు బెస్ట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పర్సనల్ అవార్డ్ పొందినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ మే 10న జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ ఆధ్వర్యంలో జరిగిన యూనివర్సిటీ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్‌లో బెస్ట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పర్సనల్ అవార్డ్ పొందినట్లు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో జేఎన్టీయూ కాకినాడ స్థాయిలో పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో బాలురు, బాలికల విభాగాల్లో, బాడీ బిల్డింగ్ బాలురు విభాగంలో క్రీడలు నిర్వహించడం జరిగింది. అలాగే వివిధ కళాశాలలో జరిగిన పోటీలలో కళాశాల జట్టు పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విన్నర్స్‌గా నిలవడం జరిగిందన్నారు. అలాగే ఎంబీఏ ద్వితీయ సంవత్సర విద్యార్థి సయ్యద్ భాజావలి ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ 93 కేజీల విభాగంలో యూనివర్సిటీ తరపున గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందని తెలిపారు. కాకినాడలో జరిగిన యూనివర్సిటీ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా భాజావలికి 25వేల రూపాయల చెక్కును వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజర్ ఆర్వి రమణమూర్తి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎస్విడి అనిల్ కుమార్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి సిహెచ్ హరికిషన్ పాల్గొన్నారు.



## గోశాలకు 12 బస్తాల దాణా అందజేత

అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో రోటరీ మిత్రుల సౌజన్యముతో విశ్వభారతి రోడ్డు లోని హరి హర గోశాలకు 12 బస్తాల దాణా మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు చప్పిడి వీరయ్య, చుండూరి మురళీ సుధాకరరావు, మలాది శ్రీనివాసరావు తో పాటు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, శేషారెడ్డి, ధర్మవరపు శ్రావణ్ కుమార్, గుళ్ళపల్లి సుబ్రహ్మణ్యం, గోశాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. రోటరీ మిత్రుల సౌజన్యముతో ప్రతి నెలా గోశాలకు దాణా ఏర్పాటు చేసి తమ వంతు సహాయం చేస్తున్నామని, సుబ్బారావు గోవుల ను బాగా పోషిస్తున్నాడని రోటరీ అధ్యక్షులు వీరయ్య పేర్కొన్నారు.

## యువకుడి ఆత్మహత్య



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణంలోని కొత్రావా రివీధిలో నివాసము టున్న పొన్నాల బావున్నారాయన ( 24) అలియాస్ బాలు ఆరు సంవత్స రాల క్రిందట రేష్మ ను ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు వారికి ఇద్దరు ఆడపిల్లలు. కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య పుట్టింటికి వెళ్లిందని ఎంత బ్రతిమిలాడినా తిరిగి రాలేదని మనస్థాపానికి గురై ఎవరూ లేని సమయంలో మంగళవారం ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి వచ్చిన తల్లి చూసి ఒక్కసారిగా దిగ్భ్రాంతి గురై చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వగా హుటాహుటిన బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యశాల లోని వైద్యుడు భరత్ బాలుని పరీక్షించి మరణించాడని నిర్ధారణ చేశారు. ఈ ఘటనపై బాపట్ల ఏరియా వైద్యశాల ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది ఎస్ఐ సుగుణ కుటుంబ సభ్యుల వద్ద లిఖితపూర్వకమైన ఫిర్యాదు స్వీకరించి పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.

## ఫ్లోరెన్స్ నైటింగేల్‌కు నివాళులర్పించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ కు నివాళులర్పించి అంతర్జాతీయ నర్సులు దినోత్సవం ఘనంగా నిర్వహించారు నిరసన తెలియజేస్తున్న అసోసియేషన్ సభ్యులు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా నిరవధిక సమ్మె జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం 6 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సి.హెచ్.ఓ.లను రెగ్యూలర్ చేయాలి, ఎన్హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23% వేతన సవరణ జరగాలి, పని అధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలి, ఈపీఎఫ్ఓ పునరుద్ధరించాలి, క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలి, నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలి,ఎఫ్ ఆర్ ఎస్ నుండి సిహెచ్ఓ లకు మినహాయింపు నివ్వాలి, హెచ్ఆర్ పాలసీ లోని ఇంక్రిమెంట్, ట్రాన్ఫర్, ఎక్స్ గ్రేషియా, పితృత్వ సెలవులు మొదలగున్నవి అమలు చేయాలని తమ హక్కులు కాపాడుకోవడానికి 20 రోజులుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిరసన తెలియజేస్తున్న శిబిరంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యుడు సిహెచ్ఓ జిల్లా నాయకుడు కే రాజు మాట్లాడుతూ వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని స్వంతన కలిగిస్తుం దని తెలిపారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగులు ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మర్చిపోరని, నర్సులు పడే శ్రమ కష్టం కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన విధానం మరువలేనిది అని తెలిపారు. ప్రతాప్, త్రినయని, ఎస్ ఎన్ రాజు, రాజా కృపానిధి, మాధురి, రత్న కుమారి, జోసెఫ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజన్ టెక్ ఈపాస్ యంత్రాలను పంపిణీ చేసిన కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: మండలంలోని ఎరువుల డీలర్లకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఈ పాస్ యంత్రాలు అందజేశారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరం లో జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని ఎరువుల డీలర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా పరదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్, కంపెనీ వారి నుండి విజన్ టెక్ ఈ పాస్ యంత్రాలు అందజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి వై. రామకృష్ణ మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎరువుల అమ్మకాలు విధిగా ఈ పాస్ మిషన్ల ద్వారా జరగాలని, ఈపాస్ మిషన్ లో తమ అమ్మకాలను కచ్చితంగా నమోదు చూసుకోవాలని తెలియజేశారు.